కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు
గాజువాక, స్టీల్‌ప్లాంట్ ప్రాంతాలకు
విలేఖరులు కావలెను.
సెల్: 8247526179

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 29 విశాఖపట్నం, 03 నవంబరు 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఐసీఐడీ 25వ అంతర్జాతీయ కాంగ్రెస్ సమావేశాలను ప్రారంభించిన సీఎం జగన్



(ప్రత్యేక ప్రతినిధి)

**విశాఖపట్నం:** వర్షాల సీజన్ క్రమేపీ తగ్గిపోతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం ఐసీఐడీ సదస్సులో సీఎం మాట్లాడుతూ దిగువ నదీ తీర రాష్ట్రంగా నీటి నిర్వహణ కోసం ఆంధ్రప్రదేశ్ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోందని తెలిపారు. వంశధార, నాగావళి, కృష్ణ, గోదావరి నదులు ఉన్నా అతివృష్టి, అనావృష్టి వల్ల నీటి నిర్వహణ పెద్ద సవాల్‌గా మారిందన్నారు. వర్షాలు కూడా చాలా పరిమిత సమయాల్లోనే కురుస్తున్నాయన్నారు. ఆ నీటిని ఒక బేసిన్ నుంచి ఇంకో బేసిన్‌కు తరలించే వ్యవస్థలు ఏర్పాటు కావాలని తెలిపారు. అప్పుడే అన్ని వేళలా, అన్ని ప్రాంతాలకు నీటి లభ్యత ఉంటుందని సీఎం జగన్ పేర్కొన్నారు. .

కేంద్ర జలవనరుల శాఖా మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ ప్రతీ నీటి బొట్టును తిరిగి వినియోగించేలా సమర్థ మెకానిజం జరగాలన్నారు. ఇప్పటికీ ఇండియాలో 65 శాతం వ్యవసాయం భూగర్భ జలాలపైనే ఆధారపడి ఉందన్నారు. భూగర్భ జలాల నిర్వహణ కోసం కేంద్రం అనేక కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నీటి నిల్వల నిర్వహణ జరగాలన్నారు. డ్యాం సేఫ్టీ యాక్ట్‌ను తీసుకొచ్చి రిజర్వాయర్‌లను మోడీ ప్రభుత్వం సురక్షితంగా కాపాడుతోందని కేంద్రమంత్రి గజేంద్ర షెకావత్ వెల్లడించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న 25 వ అంతర్జాతీయ కాంగ్రెస్, ఐసీఐడీ ఎక్జిక్యూటివ్ కౌన్సిల్

(మిగతా 2లో)

## బి.ఆర్.టి.యస్ రోడ్డు భూనిర్వాసితులకు త్వరలోనే పరిహారం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సింహాచలం-అడవివరం బి.ఆర్.టి.యస్ రోడ్డు భూనిర్వాసితులకు పరిష్కారం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం మాజీ మంత్రి , భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మలతో కలిసి సింహాచలం- అడవివరం భూ నిర్వాసిత సమస్యపై వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున మాట్లాడుతూ సింహాచలం - అడవివరం భూ నిర్వాసితులకు సంబంధించి కొంతకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. భూ నిర్వాసితులకు ఇండ్ల నిర్మాణం , టి.డి.అర్ లు అందించడంలో సత్వర న్యాయం అందిస్తామని అన్నారు. టి.డి.అర్ సమస్య పరిష్కారంలో చొరవ చూపించిన భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారికి కృతజ్ఞతలు తెలిపారు.

(మిగతా 2లో)

## వన్ టౌన్ లా అండ్ ఆర్డర్ సీఐగా బాసిన భాస్కర్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వివిధ స్టేషన్లో బదిలీ కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా వన్ టౌన్ లా అండ్ ఆర్డర్ సిఐ గా బాసిన భాస్కర్ ఈరోజు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో బాధ్యతలు నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది సచివాలయం మహిళ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



## లైగింక వేధింపులకు బలైన ఐపీఎస్ ప్రొబేషనర్

**హైదరాబాద్:** వీడియో కాల్ క్లిప్‌ను సోషల్ మీడియాలో ప్రసారం చేస్తానని మరియు దానిని అధికారి సోషల్ మీడియా కాంటాక్ట్‌లకు షేర్ చేస్తానని కాలర్ బెదిరించాడు.

నగరంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న 75 ఆర్‌ఆర్ బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ ప్రొబేషనర్ లైంగిక వేధింపులకు గురయ్యాడు. ముఖానికి మాస్క్ ధరించి గుర్తుతెలియని వ్యక్తి నుంచి నగ్నంగా వాట్సాప్ వీడియో కాల్‌ని అందుకున్న అధికారి కాల్‌ను డిస్‌కనెక్ట్ చేశాడు. అయితే కాల్ చేసిన వ్యక్తి డబ్బు కోసం డిమాండ్ చేస్తూ వేధించడం ప్రారంభించాడు.

కాల్ చేసిన వ్యక్తి వీడియో కాల్ క్లిప్‌ను సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో సర్క్యులేట్ చేస్తానని బెదిరించాడు మరియు దానిని అధికారి సోషల్ మీడియా పరిచయాలకు కూడా పంచుకుంటాడు. అతను పదేపదే కాల్‌లను పట్టించుకోనప్పుడు, కాలర్ అతని ఇన్‌స్టాగ్రామ్ పరిచయాల స్క్రీన్‌షాట్‌ను అతనికి పంపాడు మరియు రికార్డ్ చేసిన క్లిప్‌ను పరిచయాలకు పంచుకుంటానని బెదిరించాడు మరియు

(మిగతా 2లో)



## దిగ్విజయంగా 2వ రోజు రాజశ్యామల యాగం



**హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):** తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన రాజశ్యామలా సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగం శాస్త్రోక్తంగా కొనసాగుతోంది. ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రమంతా రాజశ్యామల అమ్మవారి మూల మంత్రాలతో మార్మోగుతోంది. వేద మంత్రోచ్చారణల మధ్య యాగం నిర్విఘ్నంగా సాగుతోంది. గురువారం రెండో రోజు యాగశాలలో రాజశ్యామల అమ్మవారు శివకామసుందరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మవారి అవతారానికి పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు ప్రత్యేక హారతులు ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులు రాజశ్యామల యంత్రానికి, సుబ్రహ్మణ్య షడావరణ యంత్రానికి పూజలు చేసారు. పండితులు 11 సార్లు శూలినీ దుర్గ కవచ పారాయణ చేసారు. సర్వ లోక సంరక్షణార్థం ఇంద్ర సూక్త హెూమం, నవగ్రహ సూక్త హెూమం కూడా నిర్వహించారు. మరోపక్క షడావరణ సహిత మూల మంత్రాలతో సుబ్రహ్మణ్య కవచ యాగం చేపట్టారు. ఉదయాన్నే యాగశాలకు చేరుకున్న కేసీఆర్ దంపతులు పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్రలతో కలిసి యాగశాల చుట్టూ ప్రదక్షిణ చేసారు. అనేక ఆధ్యాత్మిక అంశాలపై పండితులతో చర్చించారు. స్వరూపానందేంద్ర స్వామి స్వహస్తాలతో సాగిన రాజశ్యామలా చంద్రమౌళీశ్వరుల నిత్య పీఠార్చనకు హాజరైన కేసీఆర్ దంపతులు తీర్థ ప్రసాదములను స్వీకరించారు. రాష్ట్ర శ్రేయస్సును కాంక్షిస్తూ యజుర్వేద పండితులు ఘనస్వస్తి పలికారు. యాగం ఏర్పాట్లను రాజ్యసభ సభ్యులు

(మిగతా 2లో)

## కర్ణాటకలో ఆందోళన కలిగిస్తోన్న జికా వైరస్




కర్ణాటక జికా వైరస్ కలకలం రేపుతోంది. బెంగళూరు అర్బన్ జిల్లాకు సమీపంలో ఉన్న చిక్కబళ్లాపూర్ జిల్లాలో దోమల్లో ప్రాణాంతక జికా వైరస్‌ను గుర్తించడంతో కర్ణాటక ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ఆరోగ్య అధికారులు కూడా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, ప్రారంభ దశలో వైరస్ ను నిర్మూలించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కర్ణాటకలోని 68 వేర్వేరు ప్రాంతాల్లో దోమల శరీరంలో జికా వైరస్ ఉందో లేదో పరీక్షించామని ఆరోగ్య శాఖ పేర్కొంది.

అలాగే చిక్కబళ్లాపుర జిల్లాలోని ఆరు ప్రాంతాల నుంచి నమూనాలను సేకరించినట్లు వివరించింది. సిడ్లఘట్ట తాలూకాలోని తలకాయలబెట్ట గ్రామంలో దోమల్లో జికా వైరస్ కనిపించింది. దీంతో వెంటనే ఆరోగ్య అధికారులు చర్యలు చేపట్టారు. వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి నివారణ చర్యలను ప్రారంభించారు. జ్వరం లక్షణాలతో బాధపడుతున్న 30 మంది గర్భిణుల్లో ఏడుగురి రక్త నమూనాలను సేకరించిన అధికారులు బెంగళూరుకు పరీక్షల నిమిత్తం పంపారు.

తలకాయల బెట్ట గ్రామానికి ఐదు కిలోమీటర్ల పరిధిలోని గ్రామాల నుంచి నమూనాలు సేకరించారు. వెంకటాపుర, దిబ్బుర హళ్లి, బచ్చనహళ్లి, వడ్డహళ్లి తదితర ప్రాంతాల్లో అధికారులు స్వయంగా పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. చిక్కబళ్లాపుర జిల్లాలో జికా వైరస్ ఉన్నట్లు చిక్కబళ్లాపుర జిల్లా ఆరోగ్య అధికారి మహేష్‌కుమార్ ధృవీకరించారు.ఈ ప్రాంతంలో సుమారు 5 వేల మందిని ఆరోగ్య అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. గతేడాది కర్ణాటకలో తొలి జికా కేసు నమోదైంది. రాయచూర్ జిల్లాలో 5 ఏళ్ల చిన్నారికి జికా వైరస్ సోకింది.

జికా వైరస్ అనేది దోమల ద్వారా సంక్రమించే వైరస్, ఇది మానవులలో అనేక రకాల లక్షణాలను కలిగిస్తుంది. ఇది ప్రధానంగా ఈడెస్ దోమల కాటు ద్వారా ప్రజలకు వ్యాపిస్తుంది,. ఇవి పగటిపూట చురుకుగా ఉంటాయి. ఈ వైరస్ ను 1947లో మొదటిసారిగా గుర్తించారు. ఉగాండాలోని జికా ఫారెస్ట్ పేరు మీద ఈ వైరస్ పేరు పెట్టారు. జికా వైరస్ సోకిన చాలా మందిలో ఎలాంటి లక్షణాలు కనిపించవు. తక్కువ మందిలో జ్వరం,దద్దుర్లు, తలనొప్పి, ఎరుపు కళ్లు, కండరాల నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి.

## ఈ నెల 7న తెలంగాణలో నరేంద్రమోదీ ఎన్నికల ప్రచారం



**హైదరాబాద్:** తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచారానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రానున్నారు. ఈ నెల 7, 11 తేదీల్లో భాజపా నిర్వహించే సభల్లో పాల్గొననున్నారు. ఈ తేదీల్లో హైదరాబాద్, కరీం నగర్, ఆదిలాబాద్, నల్గొండ జిల్లాల్లో సభలు నిర్వహించేందుకు భాజపా రాష్ట్ర నాయకత్వం ప్రణాళిక చేస్తోంది. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీ ముఖ్య మంత్రిని చేస్తామని ప్రకటించిన తరువాత రాష్ట్రానికి ప్రధాని రానుండటం ఇదే తొలిసారి.

**15 నుంచి ప్రచారం ఉధృతం**

అలాగే నామినేషన్ల పర్వం ముగిసిన తరువాత ఈ నెల 15 నుంచి తెలంగాణలో ఎన్నికల ప్రచారాన్ని భాజపా ఉధృతం చేయనుంది. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, పలువురు కేంద్రమంత్రులు, జాతీయ నాయకులు ప్రచారపర్వంలో పాల్గొనను న్నారు. ఈ నెల 19వ తేదీ తరువాత మరోసారి ప్రధాని తెలంగాణలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**రాష్ట్ర పార్టీకి మూడు హెలికాప్టర్లు**

ఎన్నికల ప్రచారం కోసం భాజపా జాతీయ నాయకత్వం రాష్ట్ర పార్టీకి మూడు హెలికాప్టర్లను సమకూర్చింది. ఒకటి పూర్తిగా బండి సంజయ్‌కు కేటాయించగా.. మరో రెండు కిషన్ రెడ్డి, లక్ష్మణ్, ఈటల రాజేందర్, ముఖ్య నేతల ప్రచారానికి వినియోగించనున్నట్లు సమాచారం. జాతీయ ప్రధాన కార్యదర్శి హెూదాలో బండి సంజయ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం నిర్వహించేందుకు వీలుగా ప్రత్యేకంగా ఒక హెలికాప్టర్‌ను ఇచ్చినట్లు పార్టీ శ్రేణులు తెలిపాయి.

## రైలు సేవలు పలాస మరియు రాయగడకు వేగంగా పునఃప్రారంభించబడ్డాయి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రైలు ప్రమాదం తర్వాత పలాస, రాయగడకు రైలు సర్వీసులను వేగంగా పునరుద్ధరించారు. వాల్టెయిర్ డివిజన్ నవంబర్ 1, 2023న విశాఖపట్నం-రాయగడ రైలును మరియు విశాఖపట్నం-పలాస ప్యాసింజర్ రైలును గురువారం పునరుద్ధరించింది. డివిజనల్ రైల్వే మేనేజర్, సౌరభ్ ప్రసాద్, అందుబాటులో ఉన్న స్టాక్‌తో రైళ్లను నడపడానికి చొరవ తీసుకున్నారు. రోజువారీ ప్రయాణికులు, ఉద్యోగులు, విద్యార్థులు మొదలైన వారికి ప్రయాణ సౌకర్యం మొదలైంది.

రైలు ప్రమాదంపై రైల్వే సేఫ్టీ కమిషనర్ విచారణ రెండోరోజు కొనసాగింది. రైలు

(మిగతా 2లో)

## ఏయూలో లిక్విడ్ క్రిస్టల్స్‌పై జాతీయ సదస్సు ప్రారంభం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో లిక్విడ్ క్రిస్టల్స్‌పై మూడు రోజుల జాతీయ సదస్సు ఈ రోజు ఉదయం ప్రారంభమైంది. ఏయూ భౌతిక శాస్త్ర విభాగంలో నిర్వహిస్తున్న 20వ జాతీయ లిక్విడ్ క్రిస్టల్స్ సదస్సును ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఏయూ భౌతిక శాస్త్ర విభాగం సర్ సి.వి రామన్ నుంచి స్ఫూర్తిని పొందిందని, తరువాతి కాలలో ఆయన శిష్యులు ఆచార్య సూరి భగవంతం బలమైన పునాదులు నిర్మించారన్నారు. నేడు భారత్ అణుశక్తి, అంతరిక్ష రంగాలు, ఐఓటి తదితర రంగాలలో అద్వితీయ ప్రగతిని సాధిస్తోందన్నారు. ఎల్‌సిడిల ఆవిష్కరణ తదనంతర మార్పులు వివరించారు. మూడు రోజుల సదస్సును పరిశోధకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆర్‌ఆర్‌ఐ ఎమిరిటస్ ప్రొఫెసర్ కె.ఏ సురేష్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా ఏయూలో లిక్విడ్ క్రిస్టల్స్‌పై పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. ఈ రంగంలో పి.సి పతి చేసిన పరిశోధనలు,కృషిని వివరించారు. దేశ వ్యాప్తంగా విభిన్న ప్రాంతాలలో ఈ రంగలో జరుగుతున్న ప్రగతిని, శాస్త్రవేత్తల కృషిని వివరించారు.

ఇండియన్ లిక్విడ్ క్రిస్టల్ సొసైటీ అధ్యక్షుడు ఆచార్య రవీంద్ర ధర్ మాట్లాడుతూ లిక్విడ్ క్రిస్టల్స్‌పై పరిశోధనలు దేశ వ్యాప్తంగా విభిన్న విశ్వవిద్యాలయాలలో జరుగుతున్న విధానం వివరించారు. ఈ సందర్భంగా అందించే పలు అవార్డులను

(మిగతా 2లో)

## (మొదటి పేజీ తరువాయిలు)

### ఐసీఐడీ 25వ అంతర్జాతీయ కాంగ్రెస్ సమావేశాలను ప్రారంభించిన సీఎం జగన్

74వ అంతర్జాతీయ సమావేశాల ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం విశాఖకు చేరుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, ఐసీఐడీ ప్రతినిధులతో కలిసి అంతర్జాతీయ సమావేశాలను ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించారు. నేటి నుంచి విశాఖ వేదికగా వారం రోజుల పాటు ఈ అంతర్జాతీయ సమావేశాలు కొనసాగనున్నాయి. తొలి రోజు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగస్వామ్యమైన జల శక్తి మంత్రిత్వ శాఖ కేంద్ర మంత్రి గజేంద్ర సింఘ్ షేకావత్, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, జిల్లా ఇంఛార్జి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఐసీఐడీ ప్రెసిడెంట్ డాక్టర్ రగబ్ రగబ్, ఐసీఐడీ వైస్ ప్రెసిడెంట్ కుష్వీందర్ వోహ్రా, జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశి భూషణ్ కుమార్, రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ ధనుంజరు రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ హరి కిరణ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, తదితరులు భాగస్వామ్యమయ్యారు. సుమారు 90 దేశాల నుంచి ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులకు నిర్వాహకులు సత్కారం చేసి జ్ఞాపికలను బహూకరించారు.

### బి.ఆర్.టి.యస్ రోడ్డు భూనిర్వాసితులకు త్వరలోనే పరిహారం

భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ బి.ఆర్.టి.యస్ రోడ్డు నిర్మాణంకై స్వచ్ఛందంగా తమ స్థలములు ఇచ్చిన వారిలో 60 శాతం పైబడి ఇళ్ళు , అలాగే ఇంటి స్థలం కోల్పోయిన వారికి ప్రభుత్వం తరుపున ప్రత్యామ్నాయ మార్గంలో ఇళ్ళు నిర్మాణం చేపట్టి అందివ్వాలని, అలాగే గతంలో అడవివరం బి.ఆర్.టి.యస్ రోడ్డు నిర్మాణం కై స్థలం ఇచ్చిన వారికి అందవలసిన టి.డి.ఆర్ లు పెండింగ్ ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ అవి అందించడం లో టెక్నికల్ సమస్య వలన అనుకున్న సమయానికి అందించడం జరుగలేదని అన్నారు. త్వరలో టి.డి.ఆర్ అందించడం జరుగుతుంది అని, 1:4 టి.డి.ఆర్ గతంలో ఇళ్ళు స్థలం కోల్పోయిన వారికి దేవస్థానం భూ సమస్త ఉందని టి.డి.ఆర్ ఇవ్వలేదని, ఈ విషయాన్ని స్థానిక యంయల్ఏ గా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి దృష్టిలో పెట్టడం జరిగిందని తెలిపారు . దానికి ఆయన సుముఖత తెలపడం జరిగిందని పేర్కొన్నారు . ఈ టీ.డి.ఆర్ అందించి తరువాత బి.ఆర్.టి.యస్ రోడ్డు నిర్మాణం చేపడతామని, ఈ విషయం లో కలెక్టర్ గారు ,జీవియంసి కమీషనర్ గారు అన్ని విధాలా సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఎం.ఆర్.డి.ఏ సిబ్బంది, బి.ఆర్.టి.యస్ బాదితులు, తదితరులు పాల్గొన్నారు.

### ఐపీఎస్ ప్రొబేషనర్ లైగింక వేధింపులకు బలయ్యాడు

అతని నుండి డబ్బు డిమాండ్ చేశాడు.

తరువాత, అతను కాలర్‌ను బ్లాక్ చేసినప్పుడు, అతను ఇతర నంబర్‌ల నుండి కాల్‌లు మరియు వీడియోలను అందుకున్నాడు, వీడియో క్లిప్‌ను తన స్నేహితులకు పంచుకోవద్దని డబ్బు డిమాండ్ చేశాడు.

కాల్ చేసిన వ్యక్తి ఆ అధికారికి స్క్రీన్‌షాట్‌లను పంపాడు, ఆమె తన ఫేస్‌బుక్ పరిచయాలకు వీడియో క్లిప్‌ను పంచుకున్నట్లు సూచిస్తుంది. ఆ అధికారి వెంటనే తన సోషల్ మీడియా ఖాతాలన్నింటినీ డీయాక్టివేట్ చేసి, ఈ విషయాన్ని సైబరాబాద్ పోలీసుల సైబర్ క్రైమ్ విభాగానికి నివేదించారు, వారు దర్యాప్తు ప్రారంభించారు.

ఇటువంటి మోసగాళ్ల బారిన పడకుండా ఉండటానికి వినియోగదారులు కాల్‌లకు సమాధానం ఇవ్వకూడదని పరిశోధకులు తెలిపారు, ముఖ్యంగా తెలియని నంబర్‌ల నుండి వీడియో కాల్‌లు, కాలింగ్ నంబర్‌లు భారతీయ సంతతికి చెందినవి అయినప్పటికీ. ఇంకా, తెలియని నంబర్‌ల నుండి లింక్‌లపై ఎప్పుడూ క్లిక్ చేయవద్దు, ఇది మాల్వేర్‌తో ఒకరి పరికరాన్ని ప్రభావితం చేయవచ్చు మరియు వ్యక్తిగత ఆధారాలు మరియు ముఖ్యమైన డేటాను దొంగిలించవచ్చు.

### దిగ్విజయంగా 2వ రోజు రాజశ్యామల యాగం

జోగినపల్లి సంతోష్ పర్యవేక్షిస్తుండగా, కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవిత యాగంలో పాల్గొన్నారు

**నేడు పూర్ణాహుతికి ముహూర్తం ఖరారు**

రాజశ్యామలా సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగం శుక్రవారంతో ముగుస్తుంది. ఉదయం 11.10 గంటలకు పూర్ణాహుతికి ముహూర్తం నిర్ణయం నిర్ణయించారు. పూర్ణాహుతి సమయంలో పాటించాల్సిన నియమాలపై స్వరూపానందేంద్ర స్వామి పండితులతో చర్చించారు. ఈ యాగంలో మూడు లక్షలకు పైగా రాజశ్యామల అమ్మవారి మూల మంత్రాలను హవనం చేస్తున్నారు. యాగంలో తెలంగాణతో పాటు తమిళనాడు, ఏపీ, కర్నాటక రాష్ట్రాలకు చెందిన 170 మంది ఉద్ధండులైన పండితులు పాల్గొన్నారు

### రైలు సేవలు పలాస మరియు రాయగడకు వేగంగా పునఃప్రారంభించబడ్డాయి

ప్రమాదంలో మృతి చెందిన వారికి సంతాపాన్ని తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించి, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, మృతుల కుటుంబాలకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్, ఎడిఆర్ఎం ఇన్ఫ్రా సుధీర్ కుమార్ గుప్తా, ఎడిఆర్ఎం ఆపరేషన్స్ శ్రీ మనోజ్ కుమార్ సాహూ, మరియు డిఆర్ఎం కార్యాలయంలోని అన్ని విభాగాల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. రైల్వే అధికారులు బాధితులకు మరియు వారి కుటుంబాలకు గౌరవం మరియు మద్దతునిస్తూ నిరంతరాయంగా సేవలను అందించడానికి కట్టుబడి ఉన్నారు.

### ఏయూలో లిక్విడ్ క్రిస్టల్స్‌పై జాతీయ సదస్సు ప్రారంభం

ప్రకటించారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య ఎస్.శ్రీనివాస రావు, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగం డీన్ ఆచార్య కె.బసవయ్య, సదస్సు కన్వీనర్ ఆచార్య ఎం.రామకృష్ణ నాంచార రావు తదితరులు ప్రసంగించారు. సదస్సులో దేశ వ్యాప్తంగా విభిన్న ప్రాంతాలకు చెందిన పరిశోధకులు, ఆచార్యులు పాల్గొన్నారు.

## కేరళ గవర్నర్‌పై సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేసిన కేరళ ప్రభుత్వం



కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులను సుదీర్ఘకాలం మరియు నిరవధికంగా కొనసాగించడంలో "తన రాజ్యాంగ అధికారాలు మరియు విధులను ఉపయోగించడంలో విఫలమయ్యారు" అని కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది.

నవంబర్ 2, 2023న సుప్రీంకోర్టులో దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌లో కేరళ ఈ డిమాండ్‌ను లేవనెత్తింది.

టి.పి. ఎమ్మెల్యే రామకృష్ణన్ కూడా ఈ అంశంపై సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.

టి.ఎన్. బిల్లుల క్లియరింగ్‌లో జాప్యంపై గవర్నర్ రవిపై ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది

గవర్నర్ రాజ్యాంగాన్ని తారుమారు చేశారని, రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులను నిరవధికంగా ఉంచడం ద్వారా స్పష్టంగా ఏకపక్షంగా వ్యవహరించారని కేరళ ప్రభుత్వం వాదించింది. గవర్నర్ తనకు సమర్పించిన ప్రతి బిల్లును సహేతుకమైన సమయంలో పారవేసేందుకు కట్టుబడి ఉన్నారని సుప్రీం కోర్టు నుండి డిక్లరేషన్ పొందాలని కూడా కోరింది. పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఎలాంటి ఆలస్యం లేకుండా పరిష్కరించాలని కూడా గవర్నర్‌ను ఆదేశించాలని రాష్ట్రం సమర్పించింది.

పెండింగ్ బిల్లుల సమస్యపై కేరళ ప్రభుత్వం మరియు సీపీఐ(ఎం) శాసన సభ్యుడు కలిసి గవర్నర్‌ను అత్యున్నత న్యాయస్థానానికి తీసుకెళ్తారని ది హిందూ గతంలో నివేదించింది.

శాసనసభ ఆమోదించిన ఎనిమిది బిల్లుల్లో మూడు రెండేళ్లకు పైగా గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉండగా, మరో మూడు ఏడాదికి పైగా పెండింగ్‌లో ఉన్నాయి. గవర్నర్ ప్రవర్తన చట్టబద్ధత మరియు ప్రజాస్వామ్య సుపరిపాలనతో సహా రాజ్యాంగంలోని ప్రాథమిక అంశాలు మరియు ప్రాథమిక పునాదులను ఓడించి, ధ్వంసం చేసే ప్రమాదం ఉందని పిటిషన్‌లో కేరళ వాదించింది.

తెలంగాణ ప్రభుత్వం శాసనసభ ఆమోదించిన బిల్లులకు ఆమోదం ఇవ్వడంలో గవర్నర్ జాప్యంపై ఎస్సీని ఆశ్రయించారు

ఏప్రిల్ 6, 2023న గవర్నర్‌కు సమర్పించిన కేరళ ప్రైవేట్ ఫారెస్ట్ (వెస్టింగ్ అండ్ అసైన్‌మెంట్) బిల్లు, 2023ని సెప్టెంబర్ 18న ఆయన పారవేసారని, ఇది అంతకుముందు బిల్లులను విస్మరించడం లేదని సూచించింది. ఒక చేతన చర్య. తనకు సమర్పించిన బిల్లులకు సంబంధించి రాజ్యాంగపరమైన నిబంధనలను అమలు చేయడంలో విఫలమైన గవర్నర్, ఆర్టికల్ 200లో పేర్కొన్నట్లుగా, బిల్లులకు ఆమోదం లేదా ఇతరత్రా వ్యవహరించడం అనేది తన సంపూర్ణ అభీష్టానుసారం తనకు అప్పగించబడిన విషయమని, నిర్ణయించుకోవాలని అభిప్రాయపడ్డారు. అతను ఇష్టపడిన పుడల్లా, రాష్ట్రం సమర్పించింది.

రాజ్యాంగంలోని నిబంధనలను ఉల్లంఘించి, నిర్లక్ష్యంగా వ్యవహరించే గవర్నర్ గవర్నర్‌గా తన విధులను నిర్వర్తిస్తున్నట్లు చెప్పలేమని పిటిషన్‌లో కేరళ ప్రభుత్వాన్ని ఎత్తిచూపారు.

గవర్నర్ కార్యదర్శి మరియు యూనియన్ ఆఫ్ ఇండియా కూడా పిటిషన్‌లో పార్టీలుగా మారారు.

## వైసీపీ సింగిల్ డిజిట్ దాటితే గొప్పే : గంటా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైసీపీ సింగిల్ డిజిట్ దాటితే గొప్పే అని మాజీమంత్రి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అన్నారు గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు రాజమండ్రి నుంచి విజయవాడకు 14 గంటల సమయం పట్టడం చరిత్ర.

అర్ధరాత్రి సమయంలో ప్రజలు చంద్రబాబు కోసం బారులు దేరారు హైదరాబాద్ లో కూడా అదే ఆదరణ నిజమైన నాయకుడికి ఘనమైన స్వాగతం లభించింది అని అన్నారు వైసీపీ నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు

రాబోయే ఎన్నికల్లో వైసీపీ ముఖచిత్రం కన్పిస్తుంది.

జైలు నుంచి వచ్చిన చంద్రబాబు గురుంచి సజ్జల హీనంగా మాట్లాడ్డం దారుణం.

ప్రభుత్వ పెద్దలు డాక్టర్ తో వేర్వేరు రిపోర్ట్ లు ఇప్పించారు.

జైలులోనే చంద్రబాబు చస్తారని వైసీపీ ఎంపీ. మాట్లాడుతున్నాడు.

దీన్ని బట్టి వైసీపీ నేతల పరిస్థితి అర్థం అవుతుంది అని అన్నారు ఈరోజు అంతర్జాతీయ సదస్సు జగన్ విశాఖలో పెట్టుకున్నారు.

పోలవరంతో పాటు ఒక్కటంటే ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టు కట్టలేదు సీఎం జగన్మోహన్ రెడ్డి సిగ్గు పడాలి జగన్ గాల్లో వచ్చి గాల్లో వెళ్తారు, అయినా ప్రజల్ని ఇబ్బందులు పెడుతున్నారు.

హిల్ నంబర్ 3 లో ఐటి ఉద్యోగులు పడిగాపులు పడ్డారు దేశంలో ఎక్కడా లేనివిధంగా ఓ సీఎం కోసం ఏపీలో హెలి పాడ్ నిర్మిస్తున్నారు జగన్ కు సంబంధించి ఇది ఓ అరుదైన రికార్డ్ అని అన్నారు స్కిల్ డెవలప్మెంట్ కేసు నిలబడదని తెలిసి సి ఐ డి వాళ్ళు వేరే కేసులపై దృష్టి పెట్టారు చంద్రబాబు పై మద్యం కేసు పెట్టాలని ప్రభుత్వం చూస్తుంది మద్యపాన నిషేధం చేస్తానని హామీ ఇచ్చి జగన్ అధికారంలోకి వచ్చాడు అని అన్నారు వైసీపీ హయాంలో కల్తీ మద్యం వల్ల 35 లక్షలమంది అనారోగ్యం పాలయ్యారు

వేలాదిమంది చనిపోయారు

వైసీపీ ప్రభుత్వం సుమారు 29 వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడింది అని చెప్పారు ఇంత చరిత్ర ఉన్న జగన్ చంద్రబాబు పై మద్యం కేసు పెట్టారు వైసీపీ ప్రభుత్వం 95 పెర్సెంట్ చేసామంటున్నారు

ఇచ్చిన హామీలు అమలు చేయడంలో 99 శాతం విఫలమయ్యింది అని ఎద్దేవా చేశారు ఈ మూడు నెలల్లో కూడా ఏమి చేసేది లేదు.

వై నాట్ 175 లో వైసీపీకి ఒక్క అంకె వస్తే గొప్ప మోడీకి మసాజ్ చేయడానికి ఢిల్లీ వెళ్తున్నాడు తప్ప ఏపీకి ఏమి ఉపయోగం లేదు అని వ్యంగ్యంగా అన్నారు.

తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం జగన్ విశాఖ లోపర్యటిస్తున్నారు వారు ఆకాశంలో ప్రయాణిస్తారు కింద ట్రాఫిక్ ఎందుకు అవుతారో తెలియదు ఋషి కొండ నిర్మాణాలు పై న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చాయి. ఋషి కొండ లో పర్యావరణ విఘాతం జరుగుతోంది. పక్కనే హోటల్ లో సమావేశానికి వచ్చి ఋషి కొండ కోసం మాట్లాడండి. ఈ సీఎం చరిత్ర హీనుడు గా మిగిలిపోతారు అని అన్నారు విశాఖ గంగవరం పోర్ట్ లో వాటాలు ఉన్నాయా అని ప్రశ్నించారు ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ జైల్ నుంచి బయటకు వచ్చిన తరువాత బాబు కి వచ్చిన ఆదరణ చాలా గొప్పది అని అన్నారు వైసిపి సామాజిక న్యాయానికి బస్ యాత్ర లు విఫల మైనది.

బి సి వర్గాలకు రుణ సౌకర్యం తీసేసారు. కొందరు చంద్రబాబు ఆరోగ్యం కోసం మాట్లాడే మాటలు అనైతికంగా ఉన్నాయి అని అన్నారు శాసనసభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గండి బాబ్జి మాట్లాడుతూ విశాఖపట్నంలో ప్రభుత్వ ఆస్తులన్నీ తాకట్టు పెట్టి నేడు విశాఖపట్నం రాజధాని కాలయాపన చేసి ఉత్తరాంధ్ర ప్రజలను జగన్ రెడ్డి మోసం చేస్తున్నారని అన్నారు ఇలాంటి ముఖ్యమంత్రి ఎప్పుడు కూడా చూడలేదని అన్నారు విధ్వంసాలు అరాచకాలు అక్రమాల ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజల హృదయాలలో చిరస్థాయిగా ఉండిపోతాడని అన్నారు సమావేశంలో ఉత్తర నియోజకవర్గం ఇన్చార్జి చిక్కాల విజయబాబు రజక కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజమండ్రి నారాయణ మాజీ ఎమ్మెల్సీ శివకుమారి పాల్గొన్నారు.

## కేంద్ర సహకార బ్యాంకు రిటైర్డ్ ఉద్యోగులకు పూర్తి సర్వీస్ లీవ్ క్లాస్ మెంట్ గ్రాట్యూటీ ఇవ్వాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జార్జి క్లబ్ ఆవరణలో ఎంవి రమణ అధ్యక్షతన జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ రిటైర్డ్ ఉద్యోగుల సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో విల్లూరి పైడారావు, సూరిశెట్టి రమణ , అప్పలరాజు, ఎంవి రమణమాట్లాడుతూ ప్రాథమిక సహకార సంఘాలలోఆఫ్ ఎ మిలియన్ జాబు లో కార్యదర్శులుగా చేరి 1999 లో జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో 5.1 నిష్పత్తిలో కేంద్ర సహకార బ్యాంకులో అబ్జర్వ్ అవడం జరిగింది.

ఆ ప్రకారము నియమితులైన ఉద్యోగులకు ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం సర్వీస్ కూడా తీసుకుని 22 మాసాల లీవ్ శాలరీ గ్రాట్యూటీ అమలు చేయవలసి ఉండగా బ్యాంకు సర్వీసుకుమాత్రమే రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తున్నారని ఇది ఉద్యోగులకు నష్టం కలిగించే విధంగా ఉందని అన్నారు దీనిపై రిటైర్డ్ ఉద్యోగులహైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఉద్యోగులకు పూర్తి సర్వీసు కు లీవ్ క్లాస్ మెంట్ గ్రాట్యుటీ ఇవ్వాలని జిల్లాకేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ ను పాలకవర్గం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో స్పందించి వెంటనే రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సమావేశంలో కోరారు

రిటైర్డ్ ఉద్యోగులు అందరూ పాలకవర్గంను సీఈఓ ని కలిసి తమ సమస్యలు పరిష్కరించాలనీ విన్నవించుకోవాలని సమావేశం నిర్ణయించింది.

ఈ సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగులుఎస్ నాగేశ్వరరావు కాశీపతి చిన్నయ్య కె.సత్యనారాయణ సత్యనారాయణ రావుగంగరాజు సుబ్రహ్మణ్యం నూకరాజు సత్యారావు వీరాస్వామి కే సత్యప్రసాద్ కె ఎస్ సోమయాజులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

పంచాంగం

| | |
|---|---|
| శుక్రవారం 03-11-2023 | |
| శోభకృత్ నామ సంవత్సరము | |
| దక్షిణాయణం శరదృతువు | |
| ఆశ్వయుజ మాసం | |
| తిథి | : బ. షష్టి రా. 12.03 |
| నక్షత్రం | : ఆరుద్ర ఉ. 08.01 |
| వర్జ్యం | : రా. 08.40 ల 09.21 |

## సీనియర్ జర్నలిస్టు కీశే ॥ రొంగలి కారునాయుడు పిల్లలకు ఉపకార వేతనాలు మంజూరు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఫార్మసిటీ ఎండి డాక్టర్ పిపి లాల్ కృష్ణ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. గత ఏడాది ఫిబ్రవరిలో ఫార్మాసిటీ క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన కశే ॥ రొంగలి కారు నాయుడు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా కారు నాయుడు పిల్లలు చదువుకోవడానికి అవసరమైన ఉపకార వేతనాలు మంజూరు చేయాలని పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు అభ్యర్థించిన విషయం తెలిసిందే. తప్పకుండా కారునాయుడు కుటుంబాన్ని ఆదుకుంటామని విశాఖ ఫార్మాసిటీ ఎండి అప్పట్లో మాట ఇచ్చారు.ఈ మేరకు గురువారం రాంకీ కమర్షియల్ క్లబ్లో రాంకీ ఫౌండేషన్ ఏర్పాటుచేసిన ఉపకార వేతనాలు పంపిణీ కార్యక్రమంలో కారు నాయుడు సతీమణి విజయలక్ష్మికి రూ" 15000 చెక్కును అందజేశారు. కారు నాయుడు పాత్రికేయ రంగానికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కారు నాయుడు పిల్లలు డిగ్రీ చదివేంతవరకు వారి చదువుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని హామీ ఇచ్చారు. సీనియర్ జర్నలిస్టు స్వర్గీయ కారు నాయుడు కుటుంబాన్ని సహృదయంతో ఆదుకుంటున్న విశాఖ ఫార్మసిటీ ఎండి లాల్ కృష్ణకు కారు నాయుడు సతీమణి విజయలక్ష్మి, పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ లోకేష్, ఎండి రాజు, క్రికెట్ టీం కెప్టెన్ వైస్ కెప్టెన్ శ్రీను, సునీల్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డాక్టర్ శ్రీకాంత్, విశాఖ ఫార్మాసిటీ ఏజీఎం పీపీ రాఘవరెడ్డి, సిడబ్ల్యూఎంపీ హెడ్ కె రవికుమార్, లైజనింగ్ ఆఫీసర్ పి. ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## విరాట్ హిందూ సంఘ్ సమ్మేళన మేళా

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** హిందూ ధర్మాన్ని పరిరక్షణ కోరుతూ ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక సంస్థ విరాట్ హిందూ సంఘ విశాఖలో మహా సమ్మేళనం నిర్వహిస్తోంది. నవంబర్25 నిర్వహించే ఆసమ్మేళనం బ్రోచర్‌ను , రాజ్య సభ సభ్యులు జివిఎల్ నరసింహరావు గురువారం విశాఖ బిజెపి కార్యాలయంలో విడుదల చేసారు. ఈ సందర్భంగా జివిఎల్ నరసింహరావు మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని పరిరక్షణ చేయాలనీ అన్నారు. ఉదయ నిధి స్టాలిన్ లాంటి వారు అవాకులు పేలుతున్నారని ఆగ్రహించారు. కమల్ హాసన్ లాంటి వాళ్ళు మీడియా లో ప్రాచుర్యం కోసం హిందూ ధర్మన్ని అవమానిస్తూ మాట్లాడటాన్ని ఖండించారు. సినీ తారలు ఈ మధ్య మీడియా బహుముఖ ప్రాచుర్యం పొందడానికి మాట్లాడే తీరు సరికాదని అన్నారు. గత ఏడాది తరహాలో ఈ ఏడాది కూడా విరాట్ హిందూ సంఘ ఆధ్యాత్మిక సంస్థ నేతృత్వంలో నవంబర్ 25 సమ్మేళనం నిర్వహిస్తునట్టు చెప్పారు. హిందువులు జోలికి వస్తే ఖబడ్దార్ అన్నారు కొన్ని రాజకీయ పార్టీ లు వోట్ బ్యాంకు రాజకీయాల కోసం హిందుత్వ వాదుల ఆత్మ బలం దెబ్బ తీయాలని చేస్తున్న ప్రయత్నాలకు ఈ సమ్మేళనాలు ఎంతో మనో బలం ఇస్తాయని అన్నారు.

విరాట్ హిందూ సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ ఈ నెల 25 న ఎంవిపి కాలనీ ఆళ్వార్ దాస్ స్టేడియం ఈ మహా సమ్మేళనం నిర్వహిస్తామన్నారు. ఉదయం నుంచి రాత్రి పది గంటల వరకు అనేక భక్తికార్యక్రమాలు తో పాటు శోభయాత్ర నిర్వహిస్తామన్నారు. ఈ శోభాయాత్ర లో దేశ వ్యాప్తంగా వెయ్యి మందికి పైగా నాగ సాధువులు, గురువులు. పీఠాధిపతులు పాల్గొంటారని చెప్పారు. మొత్తం ఐదు వేల మంది పాల్గొంటారని చెప్పుకొచ్చారు. విశాఖ, ఉత్తరాంధ్ర లో భక్తులు పెద్ద సంఖ్యలో ఈ సమ్మేళనంలో జరిగే శోభాయాత్ర లో పాల్గోవాలని పిలుపు నిచ్చారు. బీజేపీ నాయకులు కె ఎన్ ఆర్, విరాట్ హిందూ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎం గదబూరులో పశువిజ్ఞాన బడి



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** మాడుగుల గదబూరు లో గురువారం మాడుగుల పశు వైద్య శాల సహాయ సంచాలకులు డా. వి చిట్టి నాయుడు ఆధ్వర్యంలో పశు విజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 35 పశువులకు వైద్య సేవలు అందించారు. అందులో 18 గర్భ కోశ వ్యాధులుకు సంబంధించి, 7 పశువులకు సాధారణ చికిత్స, 10 దూడలకు నట్టల నివారణ మందులు అందించి నట్లు, 16 మంది పాడి రైతులకు లబ్ధి చేకూరినట్లు తెలియజేశారు.

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 03-11-2023


## ప్రమాదకర స్థితిలో యువతులు

20 ఏళ్లు పైబడిన యువతులను లక్ష్యంగా చేసుకొని ఒక ముఠా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోందని, న్యూరో లింగ్విస్టిక్ ప్రోగ్రామ్ (ఎన్ఎల్‌పి) ద్వారా శిక్షణ పేరుతో వారిని చేర్చుకొని ఒక మతానికి అనుబంధంగా వారి మానసిక స్థితిని మార్చివేసి తల్లిదండ్రులకు దూరం చేస్తున్నారని కేరళ పోలీసులు దఫదఫాలుగా అనేక ఫిర్యాదులు అందుకుంటున్నట్లు, వారికి ప్రభుత్వ అండదండలు ఉన్న కారణంగా బాధితులకు ఎటువంటి సహాయం చేయలేకపోతున్నట్లు తెలుస్తోంది. తాజాగా హైదరాబాద్‌కు చెందిన ఒక యువతిని ఎన్ఎల్‌పీ ద్వారా తీవ్రవాదులు ఆకర్షించి ఆమెను కేరళకు రప్పించి అక్కడ పూర్తిగా ఒక మతానికి ఆమె బానిస అయ్యేలా చేశారని, విషయం ఆలస్యంగా తెలుసుకున్న తల్లిదండ్రులు తమ బిడ్డ కోసం చాలా ప్రయత్నాలు చేస్తున్నారని, వివిధ ప్రదేశాలలో ఫిర్యాదులు చేయడంతో పాటు కోర్టులో కేసులు కూడా వేశారని తెలిసింది.

ఆడపిల్లలను చదివించడం, వారికి వచ్చిన అవకాశాల మేరకు ఏ ప్రదేశానికైనా ఉద్యోగాలకు పంపించడం సాధారణంగా జరుగుతోంది. అక్కడ వారు ఎలా ప్రవర్తిస్తున్నారో, ఎలా జీవిస్తున్నారో కనీసం తెలుసుకోలేక పిల్లలపై భరోసాతో వదిలివేస్తున్నారు. అపరిమితమైన స్వేచ్ఛ, పుష్కలంగా డబ్బు లభిస్తుండడంతో అధిక సంఖ్యలో యువతులు పలురకాల స్నేహాలకు అలవాటుపడుతున్నారు. వీరి స్నేహాలు హద్దులు దాటడం, అపరిచితులను వివాహం చేసుకోవడం, తల్లిదండ్రులకు కనీసం చెప్పకుండా వారితో కలిసి సహజీవనం చేయడం పరిపాటిగా మారింది. పిల్లలను వారి స్వేచ్ఛకు వదిలేసిన తల్లిదండ్రులలో అత్యధికులు ఇవేవి పట్టించుకునే స్థితిలో లేరు. వారి జీవితం ఎలా కావాలంటే అలా జరుగుతుందని, తాము ఏమీ చేయలేమని ఒక నిర్లిప్తతకు లోనవుతున్నారు. ఒకవేళ యువతులు తమ ప్రేమ గురించే లేదా పెళ్లి గురించే ముందుగా తెలియజేసినా నిస్సహాయస్థితిలో తమ ఆమోదాన్ని తెలియజేస్తున్నారు.

చాలామంది యువతులు ఉద్యోగాల ఫలితంగా లభిస్తున్న స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్నారు. సాంప్రదాయాన్ని, కుటుంబ గౌరవాన్ని, తల్లిదండ్రుల మనోభావాలను పట్టించుకోకుండా తమ జీవితాలను నిర్లక్ష్యంగా ఇతరులకు ధారాదత్తం చేస్తున్నారు. కొద్దికాలంలోనే వారితో విభేదాలు సంభవించి విడాకులు తీసుకొని మరో కొత్త జీవితానికి బాటలు వేసుకుంటున్నారు. ఇలాంటి అశాంతిపూర్వకమైన వాతావరణంలో తల్లిదండ్రులుగాని, పోలీసులుగాని, కౌన్సిలింగ్‌చేసే కార్యకర్తలుగాని ఆయా యువతులను రక్షించలేకపోతున్నారు. కొత్తగా కేరళా ఫైల్స్ సినిమాలో చూపించినట్లుగా ఎన్ఎల్‌పీ వంటి శిక్షణా సంస్థలు ఉన్నత కుటుంబాలకు చెందిన యువతులను వలవేసి వారిని తమ ఆధీనంలోకి తీసుకుంటున్నారు. అంతేకాకుండా ఆయా యువతుల కుటుంబీకులకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించడం, వారి ఫోన్లను అనుసరించడం, వారి ఆస్థిపాస్తుల గురించి వివరాలు సేకరించడం, అవకాశం మేరకు బెదిరించడం చేస్తున్నారు. మతం మార్చిన యువతులను మత సన్యాసినులుగా ప్రకటించి వారిని పదిమంది అనుభవించే ఆటబొమ్మలుగా మారుస్తున్నారు. తెలుసుకుంటేనే ఒళ్లు గగుర్పొడిచే ఇటువంటి సంఘటనలను అధికారం కోసం కొన్ని రాజకీయ పార్టీలు తెలిసి కూడా చూడనట్లుగా నటిస్తున్నాయి. అధికారం కోసం, తద్వారా లభించే సుఖసౌకర్యాలు, ఆదాయాల కోసం నీచులు ఎంతకైనా తెగిస్తున్నారు. భోగలాల సత్వానికి అలవాటుపడిన ప్రజలు ప్రమాదాలను గుర్తించడానికి గాని, వాటినుండి బయటపడడానికిగాని ఇష్టపడటం లేదు. తమ భవిష్యత్‌తరాలు నాశనమైపోతున్నాయని తెలిసినప్పటికీ పౌరుషం చచ్చి తమ జీవన విధానాలను చెడగొట్టుకోలేక, పోరాటం అనేది చేయడానికి ఇష్టపడక అసమర్థులుగా మిగిలిపోతున్నారు. పురాణాలలో చెప్పబడినట్లుగా రాక్షస స్వభావం కలిగిన వ్యక్తులు మళ్లీ భూమిపై అవతరించారు. చూడడానికి సామాన్య మానవరూపంలో ఉన్నప్పటికీ వారు నరరూప రాక్షసులుగా తమ దుశ్చర్యలు కొనసాగిస్తున్నారు. అనుకున్నది సాధించడమే లక్ష్యంగా వారు ప్రాణాలకు సైతం తెగించి ఆయా మతసంస్థలు అప్పగించిన పనులను విజయవంతంగా కొనసాగిస్తున్నారు. పాపంపండే రోజువస్తేనేగాని ఇటువంటి రాక్షసప్రవృత్తిగల వ్యక్తుల జీవితాలు ముగింపబడవు.

యువతులను ఉద్యోగాలపేరిట ప్రోత్సహిస్తూ, వారి సంపాదనను అనుభవిస్తూ వారికి అపరిమిత స్వేచ్ఛను ప్రసాదిస్తున్న తల్లిదండ్రులు మానసికంగా మరణిస్తూ సమాజంలోని ఇటువంటి దుష్కర్మలకు కారకులు అవుతున్నారు. ధన గర్వంతో పిల్లలను పట్టించుకోలేని కుటుంబీకులు కూడా తమ పిల్లలను ఇటువంటి సంస్థలకు బలి ఇస్తున్నారు. తస్మాత్ జాగ్రత్త!

## నేడు స్టేట్ ఎడ్యుకేషనల్ అఛీవ్‌మెంట్ సర్వే పరీక్ష



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** తగరపువలస లో 1వ వార్డు జి వి యం సి ప్రాథమిక పాఠశాల, బంగ్లా మెట్ట నందు రేపు నిర్వహించబోయే స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షకు సన్నద్ధంగా విద్యార్థులకు ఉన్నతాధికారులు అందించిన ప్రాక్టీస్ పేపర్లు బాగా ప్రాక్టీస్ చేయించి పరీక్షలు నిర్వహించడానికి నియమించబడిన ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ దంతులూరి నాగ వెంకట స్మైలీ తో ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు మరియు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది సమావేశం ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మూడవ తరగతి విద్యార్థులకు రేపు పరీక్ష నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసుకున్నామని ప్రధానోపాధ్యాయుడు తెలియజేశారు. ఏర్పాట్లు అన్నీ బాగున్నాయని ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఏ విధంగా పరీక్ష నిర్వహించాలి, త్రాగునీటి సదుపాయం, పరీక్ష గది పరిశుభ్రంగా ఉందా లేదా, గాలి , వెలుతురు ఏ విధంగా ఉన్నాయి పరిశీలించి అన్ని బాగున్నాయని సంతృప్తిని వ్యక్తం చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న ఈ పరీక్షను ఎంపిక చేయబడిన కొన్ని పాఠశాలల్లో మూడవ, ఆరవ మరియు తొమ్మిదవ తరగతుల విద్యార్థులకు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. విద్యార్థుల్లోని సామర్థ్యాలు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకోవడానికి ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. భాష మరియు గణితానికి సంబంధించి ప్రశ్నావళి ఉంటుందని వివరించారు. ఉన్నతాధికారులు ,మండల విద్యాశాఖాధికారుల సూచనల మేరకు గత మూడు వారాల నుండి విద్యార్థులచే అభ్యాసం చేయించి నవంబర్ మూడో తేదీన ఈ పరీక్ష నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక ,పిన్నింటి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కిటెక్చర్ మరియు ఇంటీరియర్ మెటీరియల్స్ భారీ ప్రదర్శన

విశాఖపట్నం 2 నవంబర్ 2023 : ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్, విశాఖపట్నం కేంద్రం వారు గత 17 సంవత్సరాలుగా ఆర్కిటెక్చర్ మరియు ఇంటీరియర్ మెటీరియల్స్ ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ నందు ఆర్కిటెక్చర్ మరియు ఇంటీరియర్ సంబంధిత అన్ని ఆధునిక రకాల మెటీరియల్స్ ను పరిచయం చేస్తుంది ఈ ప్రదర్శన. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్, విశాఖపట్నం కేంద్రం వారు స్థానిక బీచ్ రోడ్ నోవాటేల్ హొటల్ నందు ఈనెల (నవంబర్) 3, 4, మరియు 5 తేదీలలో నిర్వహిస్తున్నట్లు తెలియచేసారు.

ఈ ప్రదర్శన కేవలం బిల్డింగ్ సామగ్రిని ప్రదర్శించటం మాత్రమే కాక నిర్మాణ రంగంలో ఇటీవల కాలంలో వస్తున్నా వినూతన మార్పులు మరియు సాంకేతిక పరిణామాలు గురించి, నిర్మాణ రంగం నకు సంబంధించిన వివిధ సమస్యలు పరిష్కారాలు గురించి వృత్తిపరమైన నిపుణులు మరియు ఆర్కిటెక్టులను అందరిని ఒకే వేదిక పైకి తీసుకు వచ్చి చర్చలు జరిపే అవకాశం కల్పిస్తుంది. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్, విశాఖపట్నం సెంటర్ ఈ ప్రదర్శనలను అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే ప్రయత్నాలను చేస్తుంటుంది. ఆ ప్రయత్నాలలో భాగంగానే 2016, 2017, 2019 మరియు 2022 సంవత్సరాలలో నిర్వహించిన ప్రదర్శనలను అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

నవంబర్ 3, 4 మరియు 5 తేదీలలో నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనలో 60 పైగా స్టాల్స్ ఏర్పాటు చేయటం జరిగినది మరియు 40 పైగా ఎగ్జిబిటర్స్ ఈ ప్రదర్శనలో పాల్గొని తమ విశిష్టమైన ఉత్పత్తులను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో ఇంపోర్టెడ్ (దిగుమతి చేసుకున్న) మార్బల్స్ నుండి విలాసవంతమైన మరియు సరసమైన మాడ్యులర్ ఫర్నీచర్, గృహోపకరణాలు, ఇంటి ఆటోమేషన్ పరిష్కారాలు, విద్యుత్ దీపాలు, ఎయిర్ కండీషనింగ్, ఆధునిక బాత్ రూమ్ ఫిట్టింగ్స్, ఉపకరణాలు, ఎలివేషన్ యొక్క క్లాడింగ్ మెటీరియల్స్ మరియు ఇంకా ఎన్నెన్నో రకాల ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు వివరించారు.

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్, విశాఖపట్నం సెంటర్ విశాఖ వాసులకు ఆర్కిటెక్చర్ మరియు ఇంటీరియర్ మెటీరియల్స్ యొక్క నూతన విధానాలు మరియు మెటీరియల్ నాణ్యత పైన అవగాహన కల్పించాలని ఆశిస్తున్నాది. ఆర్కిటెక్ట్ కాలేజి, విశాఖపట్నం విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శిస్తారు మరియు ఆర్కిటెక్చర్ , డిజైన్స్ పట్ల అవగాహన కల్పించుటకు ఆంధ్రప్రదేశ్ లోని ప్రముఖ ఆర్కిటెక్ట్స్ యొక్క ప్రాజెక్టులను కూడ ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు.

## నక్కపల్లిలో 10వ తేదీన జగనన్నకు చెబుదాం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈనెల మూడవ తేదీ శుక్రవారం నక్కపల్లి మండలకేంద్రంలో జరగవలసిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం 10వ తేదీ శుక్రవారానికి వాయిదా వేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి ఒక ప్రకటనలో తెలిపారు. 3వ తేదీన ఎలక్షన్ కు సంబంధించిన వీడియో కాన్ఫరెన్స్ ఉన్నందున మార్పు చేసినట్లు తెలిపారు.

## ఆవిష్కృతమైన 'సముద్ర ఆర్టిస్ట్' కళాఖండం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నూత్నమైన మరియు స్థిరమైన మౌలిక సదుపాయాల పరిష్కారాలలో ప్రత్యేకత కలిగిన బహుళజాతి వ్యాపార సంస్థ, విశ్వసముద్ర గ్రూప్, ఈ రోజు వైజాగ్‌లో "ది సముద్ర ఆర్టిస్ట్స్ ఎగ్జిబిషన్" ను భారతీయ పెర్ఫార్మింగ్ మరియు విజువల్ ఆర్ట్స్ ప్రోత్సహించటం లో అత్యంత ప్రసిద్ధి చెందిన భారతీయ సంస్థలలో ఒకటైన SEHER సహకారంతో ఆవిష్కరించింది. ఈ కళాఖండాన్ని 25వ ఐసిఐడి ఇంటర్నేషనల్ కాంగ్రెస్ మరియు 74వ ఐఈసీ సమావేశంలో నవంబర్ 3వ తేదీన గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో ప్రదర్శించనున్నారు. ప్రభుత్వ అధికారులతో పాటు ఐసిఐడి - జాతీయ మరియు అంతర్జాతీయ సీనియర్ సభ్యులు కూడా ఈ కార్యక్రమానికి హాజరవుతారు.

సముద్ర ఆర్టిస్ట్స్ ఎగ్జిబిషన్ అనేది 2023 అక్టోబర్ 28 నుండి నవంబర్ 2 మధ్య వారం రోజుల పాటు నిర్వహించిన వినూత్నమైన కళాకారుల శిబిరం యొక్క ఫలితం. వైజాగ్ నుండి ఐదుగురు అసాధారణమైన స్థానిక కళాకారులతో సహా భారతదేశం అంతటా 20 మంది ప్రసిద్ధ కళాకారులు, వైజాగ్ తీరానికి ప్రత్యేకమైన 'నీరు' నేపథ్యం చుట్టూ ఈ కళాకృతులను రూపొందించారు.

వైజాగ్ నుండి పాల్గొన్న స్థానిక కళాకారులు:

వి. రమేష్, ఉమ వేగేసిన, ఎ.రాజా రమేష్, మృదుల కునాథరాజు, జ్యోత్స్న మండపాక.

**భారతదేశంలోని ఇతర ప్రాంతాలలోని కళాకారులు:** సమీంద్రనాథ్ మజుందార్, తన్మోయ్సమంత, మయూర్ గుప్తా, వనితా గుప్తా, కియోమి తలౌలికార్, బసంత్ భార్గవ, రతిన్ కంజి, మౌసుమీ బిస్వాస్, యోగేంద్ర త్రిపాఠి, అంజుమ్ ఖాన్, ఫర్హాద్ హుస్సేన్, కాజీ నాసిర్ జపానీ, శ్యామధుర్వే, శిల్పామాయెంకర్, నూపుర్కుండు.

## మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చిన జగన్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గత ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి రాగానే మద్యాన్ని నియంత్రణ చేస్తామని, ఆడపడుచులు పసుపు కుంకాలను కాపడుతానని నమ్మించి మహిళ ఓట్లతో గద్దెనెక్కిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేడు రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్ గా మార్చేసి మహిళల మంగళసూత్రాలు తెంచుతున్నడని ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి దుర్గాభవాని ఆరోపించారు.

విశాఖ జిల్లా మహిళా సమాఖ్య 11 వ జిల్లా మహాసభ గురువారం మురళీ నగర్ వాకర్స్ హాల్ నందు జరిగింది. సభకు ఎం ఎ బేగం అధ్యక్షత వహించింది. ఈ సందర్భంగా దుర్గాభవాని మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో వాడవాడలా మద్యం ఏరులై పారుతున్న ముఖ్యమంత్రి జగన్ కి పట్టడం లేదని విమర్శించారు. నాటి మద్యనియంత్రణ వాగ్దానం ఏమైందని ప్రశ్నించారు. మడమ తిప్పను.... మాట తప్పను అంటే ఇదేనా అని ప్రశ్నించారు. మద్యం విక్రయాల ద్వారా వచ్చే ఆదాయాన్ని చూపించి వేల కోట్ల రూపాయలు అప్పులు చేసిన ఘనత జగన్ కె దక్కుతుందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగాయి, ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వాలు నిమ్మకునిరేతినట్టు వ్యవహరిస్తున్నాయి, సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు నేడు రోడున్న పడ్డాయని ఆవేదన వ్యక్తంచేశారు.మహిళాపై దాడులు అధికమైనయని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఏక మతతత్వ విధానాలు అమలు చేయాలని చూస్తూ ప్రాంతాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి దాడులకు పునుకొంటోందని అన్నారు. వంటింటి గ్యాస్ ధరలు అమాంతం పెరిగాయి, కూరగాయల ధరలు సైతం ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. రేపు రాబోవు ఎన్నికలో మహిళలు తగిన గుణపాఠం చెప్పి ఇంటికి పంపేందుకు సమాయత్తం కావాలని విజ్ఞప్తి చేశారు. మహిళా సమాఖ్య నిర్వహించిన పోరాటాల తీరు ఆమె వివరించారు.

భారీ ప్రదర్శన ఏపీ మహిళా సమాఖ్య విశాఖ జిల్లా 11వ జిల్లా మహాసభ సందర్భంగా స్థానిక బీర్ల జంక్షన్ నుంచి మురళీనగర్ వాకర్స్ పార్క్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. మహిళా సమాఖ్య జెండాలు చేతభూని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, మహిళకూ రక్షణ కల్పించాలని తదితర అంశాలపై నినాదాలు చేస్తూ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు.మహిళా సమాఖ్య జెండాను సీనియర్ నాయకురాలు వెంకటరమణమ్మ ఆవిష్కరించారు. అనంతరం మహాసభలో జిల్లా కార్యదర్శి ఎ విమల కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టగా సభ్యులు హర్షధ్వానాలతో ఆమోదం తెలిపారు. భవిష్యత్ కార్యాచరణ, నూతన నాయకత్వానికి తగు సూచనలు చేశారు. సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు సభలో మాట్లాడారు.

నూతన కమిటీ ఏపీ మహిళా సమాఖ్య విశాఖ జిల్లా 11 వ మహాసభలో నూతన నాయకత్వం ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా కె వనజాక్షి, ఉపాధ్యక్షులుగా ఎస్ అరుణ, ఎ దేవుడమ్మ, ప్రధాన కార్యదర్శిగా ఎం ఎ బేగం, సహాయ కార్యదర్శులుగా ఎ అన్నపూర్ణ, శ్రీ గాయత్రీ, కోశాధికారిగా జి జయ లతో పాటు 21 మందితో నూతన కమిటీ ఎన్నిక అయ్యింది.




## పెదముషిడివాడలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్పందన కరువు

**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలం పెద ముషిడివాడలో వైసీపీ నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మొదటి రోజే స్పందన కరువైంది. కార్యక్రమానికి ఒక పక్క ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేయడం ఇప్పటి వరకు జరిగితే ..ఇప్పుడు ఆ పార్టీలో ఆధిపత్యం కొనసాగిస్తూ సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలపై వేధింపులకు పాల్పడుతున్న ఒకరిద్దరి నాయకుల తీరుతో గడపగడపకు కార్యక్రమాన్ని అట్టర్ ఫ్లాప్ చేస్తున్నారు. పెదముషిడివాడ పంచాయతీలో బుధవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి స్పందన కరువైంది. పార్టీ ఆవిర్భావం నుంచి వెన్నంటి వున్న వైసీపీ నాయకులకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం, మధ్యలో పార్టీలోకి వచ్చినవారి ప్రాధాన్యం పెరగడం కొందరు ఈ కార్యక్రమానికి దూరమయ్యారు. దీంతో చివరకు సచివాలయ సిబ్బందితో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించాల్సి వచ్చింది. స్థానిక ప్రజల నుంచి సరైన స్పందన లేకపోవడంతో ఇతర గ్రామాల నుంచి వచ్చిన కొందరు నాయకులతో పాటు ఉద్యోగులు వాలంటీర్లు, సచివాయ సిబ్బందితో ఎమ్మెల్యే కార్యక్రమాన్ని కొనసాగించారు.

## కనకదుర్గమ్మ కి కానుకల పంట

విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఉన్న కనకదుర్గమ్మ దేవాలయానికి కానుకుల పంట పండింది. అక్టోబర్ నెలలో నిర్వహించిన దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులు పెద్ద ఎత్తున నగదు బంగారం వెండి విదేశీ డాలర్ల రూపంలో కానుకలను అమ్మవారికి సమర్పించుకున్నారు. అక్టోబర్ 15 నుండి 23వ తేదీ వరకు శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వహించగా తర్వాత నాలుగు రోజులపాటు భవానిలో విరుముడి కార్యక్రమం జరిగింది. ఈ రెండు శుభకార్యాల నిమిత్తం హుండీలను అధికారులు గడిచిన మూడు రోజులుగా లెక్కిస్తూ వచ్చారు.

మూడు రోజుల లెక్కింపులో భాగంగా నగదు రూపంలో రూ.8,73,53,943/- లను భక్తులు సమర్పించుకోగాకానుకల రూపములో బంగారం 994 గ్రాములు, వెండి: 38 కేజీల 395 గ్రాములు హుండీలో అమ్మవారికి సమర్పించుకున్నారు. ఇక విదేశీ కరెన్సీ విషయంలో యు ఎస్ ఏ 351 డాలర్లు,హాంకాంగ్ డాలర్లు, కెనెడా 80 డాలర్లు,ఆస్ట్రేలియా 50 డాలర్లు, యూరో 10 యూరోలు,సింగపూర్ 7 డాలర్లు, న్యూజిలాండ్ 20 డాలర్లు, చైనా 1 యువన్, మలేషియా 5 రింగెట్లు, ఒమాన్ 300 బైసాలు, ఖతార్ 1 రియాల్, యూఏఈ 180 దిర్హమ్స్, కువైట్ 6 దినార్లు భక్తులు అమ్మవారికి కానుక రూపంలో సమర్పించుకున్నారు. ఆన్లైన్ అమ్మవారి ఈ హుండీ ద్వారా రూ.1,97,207/-లు విరాళంగా భక్తులు చెల్లించుకొన్నారు.

మూడు రోజుల నుండి జరుగుతున్న హుండీ లెక్కింపు ను ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్ రామరావు, ట్రస్ట్ బోర్డు సభ్యులు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శాంతి , ఎస్ పిఎఫ్ I-టౌన్ పోలీసు సిబ్బంది హుండీ లెక్కింపును పర్యవేక్షించారు.

## తెలంగాణ ఎన్నికలకు పరిశీలకుల నియామకం



దిల్లీ: తెలంగాణ శాసనసభ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలకులను నియమించింది. ఇతర రాష్ట్రాలకు చెందిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు పరిశీలకులుగా బాధ్యతలు అప్పగించింది. 67 మంది ఐఏఎస్ అధికారులను సాధారణ పరిశీలకులుగా నియమించారు. ఎన్నికల నిర్వహణా ప్రక్రియను ఆయా నియోజకవర్గాల్లో వీరు పర్యవేక్షించనున్నారు. 39 మంది ఐపీఎస్ అధికారులను పోలీసు పరిశీలకులుగా నియమించారు.

వీరు తమకు కేటాయించిన నియోజకవర్గాల్లో శాంతిభద్రతల నిర్వహణ, సంబంధిత అంశాలను పర్యవేక్షిస్తారు. సాధారణ పరిశీలకులు, ఎన్నికల పరిశీలకులు ఈ నెల 10 నుంచి రంగంలోకి దిగనున్నారు. ఇప్పటికే 60 మంది ఐఆర్ఎస్, ఐఆర్ఏఎస్ అధికారులను వ్యయ పరిశీలకులుగా ఈసీ నియమించింది. నోటిఫికేషన్ విడుదల, నామినేషన్ల ప్రారంభంతో వ్యయ పరిశీలకులు శుక్రవారం నుంచి రంగంలోకి దిగనున్నారు.

## తిరుమలలో నిబంధనలు ఉల్లంఘించిన మంత్రి రోజా ఫొటోగ్రాఫర్

తిరుమల: తిరుమలలో మంత్రి రోజా వ్యక్తిగత ఫొటోగ్రాఫర్ నిబంధనలు ఉల్లంఘించారు. వివరాల్లోకి వెళితే.. వీఐపీ బ్రేక్ సమయంలో శ్రీవారిని దర్శించుకునేందుకు మంత్రి రోజా వచ్చారు. ఆమెతో పాటు తన వ్యక్తిగత ఫొటోగ్రాఫర్‌ను కూడా తీసుకొచ్చారు.

ఈ క్రమంలో ఫొటోలు తీసేందుకు ఫొటోగ్రాఫర్ స్టైయిన్ అన్యమత గుర్తు ఉన్న గొలుసుతో గొల్లమండపం ఎక్కారు. స్టైయిన్ పట్ల అక్కడి భక్తులు అసహనం వ్యక్తం చేశారు. ఇటువంటి వారిని అదుపులో ఉంచాల్సిన మంత్రి.. ఏమాత్రం పట్టించుకోకుండా శ్రీవారి ఆలయం వద్ద ఫొటోలు తీసుకోవడంలో నిమగ్నమయ్యారు. తిరుమల కొండపై అన్యమత గుర్తుల ప్రదర్శనపై నిషేధం ఉంది. అయినప్పటికీ ఫొటోగ్రాఫర్ ఇలా వ్యవహరించడంపై విమర్శలు గుప్పించారు.

## ప్రాధాన్యతా భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ ప్రాధాన్యతా భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి గురువారం పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఎంపిడి ఓలతో రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయ భవనాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాల పురోగతిపై వీడియో కన్ఫరెన్స్ నిర్వహించారు. ఎఫ్ టి ఓలు జనరేట్ చేయడంలో జాప్యం చేయడం, అవినీతికి పాల్పడితే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవన నిర్మాణాలపై ఇంజనీరింగ్ అధికారులకు లక్ష్యాలను నిర్దేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణాలు పూర్తి చేసిన భవనాలను సంబంధిత శాఖలకు అప్పగించాలని ఆదేశించారు. పూర్తి చేసిన పనులకు బిల్లులు వారం రోజుల్లో చెల్లింపులు జరుగుతాయని చెప్పారు. భవన నిర్మాణాలకు నిధులు కొరత లేదని జిల్లాలో అభివృద్ధి పనులకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతు బరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాలకు నిధులు కొరత లేదన్నారు. భవన నిర్మాణాలను వేగంగా పూర్తి చేయడానికి ఎంపిడి ఓలు చొరవ చూపించాలని చెప్పారు. ఈనెలఖరు నాటికి 11 విలేజ్ హెల్త క్లినిక్‌లు, 60 గ్రామ సచివాలయం భవనాలు, 51 రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలు పూర్తి చేయాలని చెప్పారు. అడ్డతీగల, దేవీ పట్నం, వై.రామవరం, జి.కె. వీధి, కొయ్యూరు, రంపచోడవరం, రాజవొమ్మంగి,పాడేరు మండలాలలో పనులు చురుగ్గా జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేసారు. జి.కె. వీధి మండలంలో ధారకొండ, దుప్పిలవాడ, లక్ష్వరపుపేట, రింతాడ 1,2, ఏడు భవనాలు తుది దశకు చేరుకున్నాయని ఎంపిడిఓ పర్యవేక్షించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

గంగవరం మండలంలోని పిడత మామిడి, కొత్తాడ, గంగవరం రైతు భరోసా కేంద్రాలలో టైల్స్, పుట్టి, పెయింటింగ్ పనులు ఈనెల 5 వతేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. దుంబ్రిగుడ మండలంలో ఏడు రైతు భరోసా కేంద్రాల భవనాలను పూర్తి చేసి ఈనెలలోనే అప్పగించాలని సూచించారు. దేవీ పట్నం మండలంలో వి.రామన్నపాలెం హెల్త్ క్లీనిక్, చిన రమణయ్యపేట గ్రామ సచివాలయం భవనం ఈవారంలో పూర్తి చేయాలని స్పష్టం చేసారు.

ఈ సమావేశంలో పాడేరు ఐటిడి ఏ పిఓ వి. అభిషేక్, రంపచోడవరం పి ఓ సూరజ్ గనోరే, పి.ఐ. యు ఇ ఇ కె. లావణ్య కుమార్, పంచాయతీ రాజ్ ఇ ఇ టి. కొండయ్య పడాల్, 22 మండలాల నుండి ఎంపిడిఓలు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వల్లే 'ఇండియా' జోరు తగ్గింది



ఐదు రాష్ట్రాల్లో జరుగుతోన్న అసెంబ్లీ ఎన్నికల్లోనే కాంగ్రెస్ పార్టీ నిమగ్నమైందని, విపక్షాల కూటమిపై అంతగా దృష్టిపెట్టడం లేదని బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ విమర్శించారు.

పట్నా: జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ వ్యవహార తీరుపై బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ మండిపడ్డారు. ఐదు రాష్ట్రాల్లో జరుగుతోన్న అసెంబ్లీ ఎన్నికల్లోనే ఆ పార్టీ నిమగ్నమైందని, విపక్షాల కూటమిపై అంతగా దృష్టిపెట్టడం లేదని విమర్శించారు. తద్వారా మొన్నటివరకు కనిపించిన 'ఇండియా' కూటమి దూకుడు కొనసాగించలేక పోతోందన్నారు. 'భాజపా హటావో దేశ్ బచావో' పేరుతో పట్నాలో సీపీఐ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కేంద్రంలో ప్రస్తుత పాలనను వ్యతిరేకించే పార్టీలు కలిసి కొత్త కూటమిగా ఏర్పడిందన్నారు.

'విపక్షాల కూటమిలో పెద్దగా పురోగతి లేదు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపైనే కాంగ్రెస్ ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నట్లు కనిపిస్తోంది. కాంగ్రెస్‌నే ముందుండి నడిపించేందుకు అందరం అంగీకరించాం. కానీ, ఈ ఎన్నికల తర్వాతే మళ్లీ సమావేశం ఏర్పాటుకు వారు సిద్ధమైనట్లు కనిపిస్తోంది' అని నీతీశ్ కుమార్ పేర్కొన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికలకు సన్నద్ధతపై ఆలస్యం అవుతోందన్నారు. ఇక భాజపాపై విరుచుకుపడిన ఆయన.. దేశ చరిత్రను మార్చేందుకు వాళ్లు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇదే వేదికపై ఉన్న జేడీయూ నేతలు కూడా కాంగ్రెస్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

సీపీఐ జనరల్ సెక్రటరీ డీ రాజాతో కలిసి వేదిక పంచుకున్న నీతీశ్ కుమార్.. సుమారు నాలుగు దశాబ్దాలుగా కమ్యూనిస్టు పార్టీలతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. మొదటిసారిగా తాను ఎన్నికల బరిలో దిగిన సమయంలో సీపీఐ, సీపీఎంలు తన విజయానికి కలిసి పని చేశాయన్నారు. బిహార్‌లో కమ్యూనిస్టుల ప్రగతిశీల దృక్పథాన్ని ఎంతో కీర్తించేవారమని, అప్పట్లో వారి ర్యాలీల్లో ఎంతోమంది మహిళలు పాల్గొనేవారని నీతీశ్ కుమార్ గుర్తుచేశారు.

## ఎఫ్.ఎల్.సి లకు ప్రతినిధులు తప్పక హాజరవ్వాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈవీఎంలు, వివి పాట్ లు ప్రథమ స్థాయి తనిఖీకి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పక హాజరుకావాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి కోరారు. ఈనెల 7, 8, 9, 10, తేదీలలో జరిగే ఎఫ్.ఎల్.సి లకు హాజరవ్వాలని అదేవిధంగా అన్ని రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్ల ను నియమించి, జాబితాను వెంటనే పంపించాలన్నారు. ఈనెల 4, 5, డిసెంబర్, 2,3 తేదీలలో రెండవ శనివారం ఆదివారంలలో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆ రోజుల్లో బూత్ సాయి అధికారి ఉదయం 10 గంటల నుంచి 5 గంటల వరకు పోలింగ్ స్టేషన్లో ఉంటారని, వారి వద్ద ఉన్న ఓటర్ల లిస్టులో పేర్లు చూసుకోవచ్చని చెప్పారు. అంతేకాకుండా ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే తెలియజేయాలన్నారు. ఆ సమయంలో బూతు స్థాయి ఏజెంట్లు ఉన్నట్లయితే ఓటర్లకు అధికారులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

అక్టోబర్ 25 వ తేదీ నుండి 31వ తేదీ వరకు జిల్లాలో మార్పులు చేర్పులకు సంబంధించి మొత్తం 1,249 దరఖాస్తులు అందాయని చెప్పారు. నియోజకవర్గాల వారిగా చోడవరం 146 మాడుగుల 138 అనకాపల్లి 236 ఎలమంచిలి 151 పాయకరావుపేట 179 నర్సీపట్నం 399 చొప్పున దరఖాస్తులు అందాయని చెప్పారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 22,793 దరఖాస్తులు అందాయన్నారు. ఓటర్ల జాబితాలో "0" డోర్ నెంబర్ తోఉన్న 1,573 పేర్లను, ఒక డోర్ నెంబర్ లో 10 కి మించి ఓటర్లు ఉన్న 1,822 ఇళ్లకు సంబంధించి 27,206 ఓటర్లను గుర్తించడం జరిగిందన్నారు. 4,865 బ్యాలెట్ యూనిట్లు 3,804 కంట్రోల్ యూనిట్లు 4,658 వివిపాట్ లు ప్రథమ స్థాయి తనిఖీ చేయగా వాటిలో 2,912 బ్యాలెట్ యూనిట్లు 2,912 కంట్రోలింగ్ యూనిట్లు 3,114 వివి పాట్ లు బెల్ ఇంజనీర్లు ఓకే చేయడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు లక్ష్మీదేవి, డిటి రవికుమార్, ఎస్.ఏ.తులసీరామ్. వివిధ రాజకీయ పార్టీల నాయకులు బి.బి.ఎస్. శ్రీనివాస రావు (కాంగ్రెస్) గొర్లె సూరిబాబు (వైసిపి) ఎస్.వి.వి.రామచంద్రరావు (బి.ఎస్.పి) కే.హరినాథ్ బాబు (ఆమ్ఆద్మీ) పి. నాగేశ్వరరావు (బిజెపి) ఐ.ఆర్.గంగాధర్ (కాంగ్రెస్) తదితరులు పాల్గొన్నారు.

## హిమ హ్యూమానిటేరియన్ అసోషియేషన్ చైర్మన్ గా బి.ఎన్ మూర్తి ఎన్నిక



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించే మానవతా సంఘం హిమ హ్యూమానిటేరియన్ అసోషియేషన్ నూతన కార్య వర్గాన్ని ఇటీవల మంగళవారం ఎన్నుకున్నారు.

హిమ హ్యూమానిటేరియన్ అసోషియేషన్ చైర్మన్ గా బి.ఎన్. మూర్తి ఎన్నికయ్యారు. అసోసియేషన్ ప్రధాన సలహాదారుగా ఆర్థోవైద్యవిభాగం డాక్టర్ ఎం. వి.లక్ష్మణ్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నరవ రాంబాబు, ఒరిస్సా స్టీవ్ డోర్స్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ జె.కె.నాయక్, అసోసియేషన్ అధ్యక్షులుగా డాక్టర్ శరగడం సురేష్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ బి.ఎ. ఎన్. నంద, ఎన్. రవి వెంకట, బి. కామేష్ ప్రశాంత్, సంయుక్త కార్యదర్శిగా కాళ్ల సురేష్ , జి.వెంకట హరి, లక్ష్మణ్ సింగ్, కె.వి.వెంకటేశ్వరరావు, కోశాది . కారిగా కె.వై. శ్రీనివాస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కె.వెంకటరమణ(గిరి) పాల్గొన్నారు.

## వంతెనపై ఇరుక్కున్న కార్ల కంటైనర్.. 5గంటలుగా వాహనదారుల అవస్థలు



పాలకోడేరు: నిత్యం వాహనదారులతో, భారీ వాహనాలతో రద్దీగా ఉండే భీమవరం -తాడేపల్లిగూడెం మార్గంలో గరగపర్రు వంతెన టర్నింగ్ లో ఓ కార్ల కంటైనర్ ఇరుక్కుంది. ఈ వంతెన ప్రాంతంలోకి బుధవారం ఉదయం 11గంటల సమయంలో కంటైనర్ నిలిచిపోవడంతో ఈ మార్గంలో ప్రయాణించే భారీ వాహనాలు, ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. తప్పనిసరి పరిస్థితుల్లో వెనుదిరిగి ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. గతంలో కూడా ఇలాగే ఈ కార్ల కంటైనర్ ఇరుక్కోవడంతో ఈ మార్గంలో వీటిని తీసుకురావద్దంటూ స్థానికులు, అధికారులు హెచ్చరించినా తిరిగి ఇదే మార్గంలో ప్రయాణించడంతో ప్రస్తుతం ఈ పరిస్థితి నెలకొంది.

తాడేపల్లిగూడెం హైవే నుంచి గరగపర్రు మీదుగా భీమవరంలోని ఒక కార్ల కంపెనీకి వెళ్లాల్సిన కంటైనర్ గరగపర్రు వద్ద ఇరుక్కోవడంతో ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. తరచూ ఈ కంటైనర్ లారీల వల్ల ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కోవడంతో వీటిపై కఠిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు, గ్రామస్తులు కోరుతున్నారు. ఈ మార్గంలో ఈ కార్ల కంటైనర్లు పొడవు ఎక్కువగా ఉండటంతో గరగపర్రు వంతెన మలుపు ఇరుకుగా ఉండటంతో ఈ వంతెన మలుపు తిరిగే సమయంలో కంటైనర్ లారీలు ఇరుక్కుంటున్నాయి. ఇటువంటి పరిస్థితులు తరచూ తలెత్తుతున్నాయని తెలిసినా కూడా ఇటువైపే వీటిని మళ్ళించడం వాహనదారులని ఇబ్బందులకు గురిచేయడం సరికాదు అంటున్నారు.

## ఆసుపత్రి రోగులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం చోడవరం జే రమణా జి ట్రస్ట్ ఆధ్వర్యంలో చోడవరంలో గల వివిధ ఆస్పత్రుల్లో రోగులకు, అవుట్ పేషెంట్లకు ఉషోదయ కళాశాల బిఎ విద్యార్థులు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఉషోదయ ఎన్ఎస్ఎస్ విభాగం, బిఎ జాగ్రఫీ సోషల్ వర్క్ విద్యార్థులు వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డిన్ ఎస్ వి వాసు, ప్రిన్సిపాల్ ఎస్ఎన్ నాయుడు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అప్పలనాయుడు పాల్గొన్నారు.

## నూకాంబికా కాటేజీలలో 20 కొత్త గ్యాస్ స్టవ్‌లు ఏర్పాటు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం నిర్మించిన కాటేజ్ లలో కొత్త గ్యాస్ స్టవ్ లను ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఈవో బండారు ప్రసాద్ తెలిపారు. 2750 రూపాయల విలువైన ఒక్కో గ్యాస్ స్టవ్ ను 20 గదుల్లో ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. భక్తులు కాటేజ్ లో వంట వార్పు చేసుకునేందుకు అమ్మవారికి నైవేద్యం తయారు చేసుకునేందుకు స్టవ్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు బుద్ధ నర్సింగరాజు, కొండూరు రవీంద్రనాథ్, గొల్లవిల్లి నర్సింగరావు, యనమంద్ర శ్రీనివాసు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మరిడిమాంబను దర్శించుకున్న రమణ అప్పారావు దంపతులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలోని పిసినికాడలో గురువారం శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఉత్సవం సందర్భంగా వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి రమణ అప్పారావు దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వహకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సత్కరించారు.

## మహిళా వలంటీర్‌పై గ్రామ వలంటీర్ లైంగిక వేధింపులు

**అంబేద్కర్ కోనసీమ :** గ్రామ వలంటీర్ల భాగోతాలు ఇంకా వెలుగు చూస్తూనే ఉన్నాయి. తాజాగా కొత్తపేట మండలం పలివెల గ్రామ వలంటీర్ సుబ్రహ్మణ్యం ఓ మహిళా వలంటీర్‌పై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వలంటీర్ సుబ్రహ్మణ్యంపై కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మహిళ వలంటీర్‌ను తన కోరిక తీర్చాలంటూ వలంటీర్ సుబ్రహ్మణ్యం గత కొంతకాలంగా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## 9న రాష్ట్రవ్యాప్తంగా లారీల సమ్మె

**అడయార్(చెన్నై):** రాష్ట్రంలో లారీలకు విధించే త్రైమాసిక వార్షిక పన్నును 40 శాతం మేరకు పెంచడాన్ని నిరసిస్తూ ఈనెల 9న రాష్ట్ర వ్యాప్త సమ్మె చేపట్టాలని తమిళనాడు లారీ యజమానుల సంఘ సమాఖ్య నిర్ణయించింది. దీనికి టూరిస్ట్ వ్యాన్ల యజమానులు, ఎల్పీజీ ట్యాంకర్ యజమానులు కూడా తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. ఇదే విషయంపై లారీ యజమానుల సంఘ సమాఖ్య అధ్యక్షుడు ధనరాజ్ మంగళవారం నామక్కలలో విలేకరులతో మాట్లాడుతూ... లారీలకు వసూలు చేసే త్రైమాసిక వార్షిక పన్నును ఇటీవల పెంచగా, దాన్ని తగ్గించాలని కోరుతున్నామనీ, కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. పెంచిన పన్నును తగ్గించాలన్న తమ న్యాయమైన డిమాండ్‌తో ఈ నెల 9 ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు లారీ సమ్మె చేస్తున్నట్టు తెలిపారు. తమ సమ్మెకు లారీ రవాణా రంగానికి చెందిన అన్ని అనుబంధ సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపాయని వెల్లడించారు. తమ డిమాండ్ పరిష్కారం కోసం ప్రభుత్వం స్పందించని పక్షంలో నిరవధిక సమ్మెకు కూడా ఏమాత్రం వెనుకంజ వేయబోమని తెలిపారు. అదేవిధంగా తమిళనాడు ఎల్పీజీ ట్యాంకర్ లారీల సంఘ అధ్యక్షుడు సుందరరాజన్ మాట్లాడుతూ... ఈ నెల 9న చేపట్టనున్న సమ్మెకు తమ సంఘం కూడా పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. దాదాపు 2 వేల ఎల్పీజీ ట్యాంకర్ సేవలు స్తంభించిపోతాయన్నారు. ఈ కారణంగా రూ.3 కోట్ల మేరకు ఆదాయం కోల్పోతుందని ఆయన వివరించారు. అందువల్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## భార్యతో సీఐ వివాహేతర సంబంధం

**మహబూబ్ నగర్ జిల్లా:** తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడనే ఆరోపణలతో సీసీఎస్ సీఐ ఇఫ్తేకార్ హమ్మద్ పై కానిస్టేబుల్ దాడికి పాల్పడిన ఘటన మహబూబ్ నగర్ జిల్లాలో జరిగింది. తన భార్య శకుంతలతో సీఐ వివాహేతర సంబంధం గురించి ఆమె భర్త, కానిస్టేబుల్ జగదీష్‌కు తెలిసింది.దీంతో అతను తోటి కానిస్టేబుల్‌తో కలసి సీఐపై దాడికి దిగి, అతని మర్మాంగాలను కోసి, గాయపరిచాడు. సీఐ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు.

## పురుషోత్తపురం,గరికపాడు, చెక్ పోస్ట్ పై ఎసిబి దాడులు

**ఇచ్ఛాపురం:** పురుషోత్తపురం రవాణా శాఖ చెక్పోస్ట్ పై అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు శ్రీకాకుళం డీఎస్పి రమణమూర్తి ఆధ్వర్యంలో ఐదుగురు సిఐలు ఇద్దరు ఎస్ఐల బృందం నిర్వహించింది అర్ధరాత్రి 1:30 గంటల నుండి కొనసాగించింది.

## గరికపాడు చెక్ పోస్ట్ పై ఏసీబీ దాడులు

ఏపీ తెలంగాణ సరిహద్దుల్లోని చెక్పోస్ట్ వద్ద అనధికారిక వసూళ్లకు పాల్పడుతున్న పక్కా సమాచారం మేరకు రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ వాహనదారుల నుండి అనధికారిక వసూళ్లకు పాల్పడుతున్నారని సమాచార నేపథ్యంలో జగ్గయ్యపేట సమీపంలో ఉన్న గరికపాడు చెక్పోస్ట్ వద్ద ఏసీబీ అదనపు ఎస్పీ మహేంద్ర ఆధ్వర్యంలోని అధికారులు ఈ దాడులు నిర్వహించారు.

గురువారం తెల్లవారుజామున నిర్వహించిన ఏసీబీ దాడుల్లో రూ 76 వేల నగదు తో పాటు ఎంబీఐ శేఖర్, డ్రైవర్ ను కూడా అదుపులోకి తీసుకున్నారు. దీంతోపాటు వసూళ్ళకు పాల్పడుతున్న మరో ముగ్గురు ప్రైవేటు వ్యక్తులను కూడా అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గరికపాడు చెక్పోస్ట్ వద్ద వాహనదారుల నుండి అనధికారిక వసూళ్లను ప్రైవేటు వ్యక్తులను నియమించి మరి వసూలు చేస్తున్నారని ఎప్పటినుంచో ఆరోపణలో ఉన్న నేపథ్యంలో ఏసీబీ అధికారులు కొరడా ఝులిపించారు.

## ప్రియుడిపై కోపం.. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ బలవన్మరణం

**కేపీహెచ్‌బీకాలనీ:** ప్రియుడిపై కోపంతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని బలవన్మరణానికి పాల్పడిన ఘటన కేపీహెచ్‌బీ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..జైపూర్‌కు చెందిన ఖుష్బు శర్మ(32) కేపీహెచ్‌బీ పరిధి వన్‌సిటీలోని ఏ బ్లాక్‌లో ఉంటూ..గూగుల్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తుంది. ఈమెకు ఆన్‌లైన్ డేటింగ్ యాప్‌లో నెల్లూరుకు చెందిన మనోజ్‌తో పరిచయం ఏర్పడింది. ఇతను మియాపూర్‌లో వ్యాపారం చేస్తున్నాడు. ఖుష్బు శర్మ అతనితో ప్రేమలో పడింది. మనోజ్‌ను తన వద్దకి రమ్మని అడగగా తర్వాత వస్తానని చెప్పాడు. అతను రాకపోవడంతో కారులో మియాపూర్ బయలుదేరింది. మార్గమధ్యలో మనోజ్‌కు ఫోన్ చేసి వసంతనగర్ కమాన్ వద్ద ఉన్నానని, రాకపోతే చచ్చిపోతానని బెదిరించింది. అతను వచ్చేసరికి అపస్మారక స్థితిలో ఉండటంతో ఆసుపత్రికి తరలించాడు. చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# వాకీ-టాకీల్లో సంభాషణ తగ్గించండి



ప్రత్యేక ప్రతినిధి
(శిరీష, (విశాఖ సమాచారమ్):

రైళ్లు ప్రవేశించేటప్పుడు మరియు స్టేషన్‌ల నుండి బయలుదేరేటప్పుడు కూడా స్టేషన్ మాస్టర్‌లు తరచూ సిబ్బందితో వాకీ-టాకీలో నిరంతరం సంభాషించడాన్ని గమనించినట్లు చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ ఒక ఆర్డర్‌లో తెలిపారు. ఇన్‌కమింగ్/అవుట్‌గోయింగ్ రైళ్లకు సంబంధించిన లోకో పైలట్‌లు మరియు అసిస్టెంట్ లోకో పైలట్‌ల దృష్టి మరల్చకుండా ఉండేందుకు వాకీ-టాకీలో అనవసరమైన కమ్యూనికేషన్‌లో పాల్గొనవద్దని దక్షిణ రైల్వే స్టేషన్ మాస్టర్‌లను ఆదేశించింది. ఒక ఆర్డర్‌లో, చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ మాట్లాడుతూ, రైలు ప్రవేశించేటప్పుడు మరియు స్టేషన్‌ల నుండి బయలుదేరేటప్పుడు కూడా స్టేషన్ మాస్టర్‌లు తరచూ సిబ్బందితో వాకీ-టాకీలో నిరంతరం కమ్యూనికేట్ చేయడం గమనించామని, ఇది సిబ్బంది దృష్టిని మరల్చవచ్చు.

"సిబ్బందితో ఈ విధమైన కమ్యూనికేషన్ రైలు కార్యకలాపాలలో భద్రతకు ఖచ్చితంగా అనుకూలమైనది కాదు. ఈ అభ్యాసం అలవాటుగా మారిందని మరియు సిబ్బందితో మాట్లాడటానికి స్టేషన్ సిబ్బంది ఆలోచన లేకుండా వాకీ-టాకీ సెట్‌లను తీయడం కూడా కనిపిస్తుంది, సిబ్బంది ఏమి చేయాలో పట్టించుకోరు, "అని అతను చెప్పాడు.

వైర్‌లెస్ కమ్యూనికేషన్ సెట్‌ల ద్వారా సిబ్బందితో ఇంటరాక్ట్ అవ్వకుండా ఉండమని స్టేషన్ మాస్టర్‌లకు సూచిస్తూ, చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ వాకీ-టాకీని వాడటం అవసరం అయితే తప్ప లేదా ప్రమాదాలు/అసాధారణ సంఘటనలను నివారించడం లేదా లోకో పైలట్ మాత్రమే /గార్డ్ (ట్రైన్ మేనేజర్) ఏదైనా సమాచారాన్ని కోరింది.

**చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు**

సూచనల నుండి ఏదైనా తప్పులు జరిగితే తీవ్రంగా చూస్తామని మరియు తప్పు చేసిన సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామని స్టేషన్ మాస్టర్‌లను కూడా హెచ్చరించారు.ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లాలో రెండు ప్యాసింజర్ రైళ్లు వెనుకవైపు ఢీకొన్న ప్రమాదంలో 14 మంది మృతి చెందగా, 38 మంది గాయపడిన ఘటన జరిగిన కొన్ని రోజుల తర్వాత ఈ సలహా వచ్చింది. ప్రమాదంలో ఇద్దరు మరణించిన రైలులోని లోకో పైలట్ మరియు అసిస్టెంట్ లోకో పైలట్ రెండు ప్రమాద సంకేతాలను దాటినట్లు ఆరోపణలు వచ్చినప్పటికీ, ఢీకొనడం వల్ల, ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ సభ్యులు స్టేషన్ మాస్టర్ ఆఫ్ కంటకపల్లి స్టేషన్ సిబ్బందికి కమ్యూనికేషన్ ద్వారా సిగ్నల్స్ పాస్ చేయడానికి అధికారం ఇచ్చింది.

అయితే రైల్వే సేఫ్టీ కమిషనర్‌తో లోతుగా విచారణ జరిపిన తర్వాతే నిజం బయటపడుతుందని వారు తెలిపారు.

## చోడవరం మేజర్ పంచాయతిలో అవినీతి, అక్రమాలపై న్యాయ విచారణ జరిపించాలి

**చోడవరం, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా చోడవరం మేజర్ పంచాయతీ లో జరిగిన అవినీతి కుంభకోణం పై విచారణ చేసి, దోషులను శిక్షించి ప్రజాధనాన్ని రికవరీ చేయాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు. మేజర్ పంచాయతీలో జరిగిన అక్రమాలపై మంగళవారం మండల పరిషత్తు కార్యాలయం వద్ద కమ్యూనిస్ట్ అనుబంధ ప్రజా సంఘాలు వారు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సి.పి.ఐ సమితి సభ్యుడు రెడ్డిపల్లి మీడియాతో మాట్లాడుతూ చోడవరం మేజర్ పంచాయతీలో ఇంటి పన్నులు, కుళాయి పన్నుల్లో సుమారు రూ.20 లక్షలు పైగా పంచాయతీ కార్యదర్శి బిల్లు కలెక్టర్లు వారి స్వప్రయోజనాలకు వాడుకుని పంచాయతి ఆదాయానికి గండి కొట్టారన్నారు. దీనిపై పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తెలియపరచినను, ఎటువంటి చర్యలు చేపట్టలేదు. దీనివల్ల పంచాయతి అభివృద్ధి కుంటిపడిందని తెలిపారు. చోడవరం లో ఇంటి ప్లాన్లు, ఇంటి పన్నులు పేర్లలో మార్పులు చేర్పులకు భారీగా డబ్బులు తీసుకుని, జీ ప్లస్ 4 నిర్మాణాలకు పర్మిషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. దీనిపై చర్యలు చేపట్టాలని, కమ్యూనిస్టు పార్టీ ఫిర్యాదు చేస్తే, అధికారులు లంచాలు తీసుకుని అవినీతికి పాల్పడుతున్నారని, వెంటనే సుప్రయోజనాలకు పంచాయతీ సొమ్ము వాడుకున్న పంచాయతి కార్యదర్శి, బిల్లు కలెక్టర్లని సస్పెండ్ చెయ్యాలని, దోషులను శిక్షించి వారి నుండి ప్రజా ధనాన్ని రికవరీ చేయాలని డిమాండ్ చేస్తూ చోడవరం సి.పి.ఐ. కార్యదర్శి నేమాల హరి ఆధ్వర్యంలో ఎం.పి.డి.ఒ. శ్యాం సుందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు, ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు పాతరపల్లి కొండబాబు, బొబ్బిలి శంకర్రావు, విస్సారపు నాగూర్, శ్రీను, నాయుడు, శంకర్, నారాయణ మూర్తి, మరియు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణ మహిళలు నెలకు రూ.4 వేల వరకు లబ్ధి పొందవచ్చు

**హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):** నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సామాజిక పింఛన్, ఎల్పీజీ సిలిండర్‌పై పొదుపు, ప్రభుత్వ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి వాటి ద్వారా తెలంగాణలో మహిళలు రూ.4,000 వరకు లబ్ధి పొందవచ్చని ఏఐసీసీ మాజీ చీఫ్ రాహుల్ గాంధీ గురువారం అన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ (లక్ష్మి) బ్యారేజీ సమీపంలోని అంబటిపల్లి గ్రామం వద్ద మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు దోచుకున్నారని ఆరోపించి , కేసీఆర్ మొత్తం డబ్బును తిరిగి ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించుకుందని అన్నారు.

ఇక్కడ ముఖ్యమంత్రి దోచుకోవడం వల్ల తెలంగాణ మహిళలు ఎక్కువగా నష్టపోయారని, ముఖ్యమంత్రి దోచుకున్న మొత్తాన్ని మీ బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందని రాహుల్ అన్నారు.

తొలివిడతగా ప్రతినెలా రూ.2500 సామాజిక పింఛన్ కింద మహిళల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు.

అలాగే, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.1,500 ఆదా అవుతుంది, ఇప్పుడు రూ.1,000 ఉన్న ఎల్పిజి సిలిండర్‌ను రూ.500కి, మరో రూ.1000కి ప్రభుత్వ బస్సుల్లో ఉచిత ప్రయాణం ద్వారా సరఫరా చేస్తుంది. వీటన్నింటితో మీరు ప్రతి నెలా రూ. 4,000 లబ్ది పొందుతారు. దీనిని పరజాల సర్కార్ (ప్రజల ప్రభుత్వం) అంటారు.

తెలంగాణలో రూ.లక్ష కోట్లు దోచుకున్నారని ఆరోపించిన గాంధీ వారసుడు రాహుల్ గాంధీ, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, కు కేసీఆర్ నేతృత్వంలోని పార్టీల మధ్య పోరు జరుగుతున్నప్పటికీ బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎంలు ఒకవైపు పోటీ చేస్తున్నాయన్నారు.

బీఆర్ఎస్‌కు ఎంఐఎం, బీజేపీ ,మద్దతిస్తున్నాయని, కాబట్టి దొరల సర్కార్ (ఫ్యూడల్ పాలన)ను తొలగించి సర్కార్ (ప్రజల పాలన) నెలకొల్పేందుకు మీరు కాంగ్రెస్‌కు పూర్తిగా మద్దతివ్వాలని ఆయన అన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్‌కు డబ్బు సంపాదన కోసం 'ఏటీఎం'లా మారిందని ఆరోపించిన రాహుల్, ఈ యంత్రాన్ని నడపాలంటే తెలంగాణలోని కుటుంబాలన్నీ 2040 వరకు ఏడాదికి రూ.31,500 వెచ్చించాల్సిందేనని అన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల తిరుగుబాటు తప్పదు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో భవన నిర్మాణరంగ కార్మికుల సంక్షేమం కోసం ఏఐటీయూసీ పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపై తిరుగుబాటు బావుటా ఎగుర వేయడానికి నిర్మాణరంగ కార్మికులం దరూ సంసిద్ధం కావాలని ఆంధ్ర ప్రదేశ్ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోన. లక్ష్మణ పిలుపు నిచ్చారు. అనకాపల్లి మండలం మూలపేట, మామిడి పాలెం గ్రామం ల్లో భవన నిర్మాణ కార్మికులు సమావేశాల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్ని ఆయన మాట్లాడుతూ తండ్రిని మించినతన యుడుగా ఉంటానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి తండ్రి పెట్టిన పథకానికి తూట్లు పొడిచి రాష్ట్రంలో 50 లక్షల మంది కార్మికులు కడుపులు కొడు తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాల తరబడి ఎన్నో పోరా టాలు చేసి సాధించుకున్న భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం 1996 దేశవ్యాప్తంగా అమలవుతున్నా రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి బోర్డును తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని తెలిపారు. కార్మికుల నుంచి సంక్షేమ బోర్డులో సభ్యత్వం పేరుతో, భవన నిర్మాణ యాజమాన్యం నుంచి సెస్ పేరుతో వసూలు చేస్తున్న వేల కోట్ల నిధులను అత్త సొమ్ము అల్లుడు దానం లాగా జీవో నంబర్ 17 ద్వారా ప్రభుత్వం సంక్షేమ పథకాలకు, ఇతర ప్రయోజనా లకు దారి మళ్లించుకుంటున్న జగన్ ప్రభుత్వం కష్టజీవుల పక్షపాతినని చెప్పుకోవడం సిగ్గుచేటు.అన్నారు. 2018నుంచి ఇప్పటి వరకు పెండింగ్లో ఉన్న సుమారు 53 వేల క్లెయిమ్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ అనుబంధం భవన నిర్మాణ కార్మిక సంఘం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిన రూ.1,200 కోట్ల సంక్షేమ బోర్డు నిధులను వెంటనే బోర్డుకు జమ చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కార్మిక నిధులను వారి ప్రయోజన కోసం ఖర్చు పెట్టాలని, ఇష్టానుసారంగా పెంచుకుపోతున్న స్టీలు సిమెంటు, ముడి సామాగ్రి మొదలైన ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికలలో ఓట్ల కోసం వచ్చే వైసీపీ నాయకులను నూ బోర్డులో కాజేసిన డబ్బులు మాకు ఎప్పుడు. తిరిగి ఇస్తారని కార్మికులు నిలదీయాలన్నారు. కార్యక్రమం లో అధ్యక్షులు చిన్ని. చిన్న, పి. నర్సింగరావు,సి హెచ్. అప్పలరాజు, ఎమ్. సత్యనారాయణ, రమణ, చిన్ని సత్తిబాబు, భూపాలం. మహాలక్ష్మి నాయుడు,కాశీ అప్పారావు, గులి విందాల.రామునాయుడు, పాల్గొన్నారు.

## కలెక్టర్ గాఢ నిద్ర-ఇంటిని దోచేసిన ఘరానా దొంగ

అది జిల్లా కలెక్టర్ నివాసం. జిల్లా పాలనాధికారికి నివాసం వుంటున్నాడంటే సెక్యూరిటీ మామూలుగా వుంటుందా నిత్యం పోలీస్ పహారా వుంటుంది ఇలా 24 గంటలు హైసెక్యూరిటీ వుండే కలెక్టర్ నివాసంలోనే చోరీకి పాల్పడ్డాడో ఘరానా దొంగ. ఈ ఘటన కరీంనగర్ జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా పనిచేసిన గోపి ఇటీవలే బదిలీ అయ్యారు. అయితే ఆయన ప్రస్తుతం కరీంనగర్ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలోనే వుంటున్నారు.

ఇలా కలెక్టర్ నివాసముంటున్న భవంతిలోనే దొంగలుపడ్డారు. కలెక్టర్ ఇంట్లో పడుకుని వుండగానే ఈ దొంగతనం జరిగింది.కలెక్టర్ క్యాంప్ కార్యాలయం వెనకవైపు గోడదూకి ఇంట్లోకి చొరబడ్డాడు దుండగుడు. సెక్యూరిటీ కంటపడకుండా ఇంట్లోకి చేరుకున్న దొంగ కలెక్టర్ ల్యాప్ టాప్ తో పాటు కొన్ని సర్టిఫికెట్లతో కూడిన బ్యాగును దొంగిలించాడు. అలాగే మరికొన్ని వస్తువులను దొంగిలించి పరారయ్యాడు. ఈ దొంగతనం సమయంలో కలెక్టర్ గోపి తన బెడ్ రూంలో నిద్రిస్తున్నారు.

తన ల్యాప్ టాప్ కనిపించకపోవడంతో అనుమానం వచ్చిన కలెక్టర్ సిసి కెమెరాలను పరిశీలించారు. దీంతో దొంగతనం జరిగినట్లు బయటపడింది. దీంతో వెంటనే పోలీసులు సిసి కెమెరా ఆధారంగా దొంగను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే ఏకంగా కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ లోనే దొంగతనం జరగడం ఇప్పుడు కరీంనగర్ లో హాట్ టాపిక్ గా మారింది.

## యాపిల్‌కు కేంద్రం నోటీసులు



**దిల్లీ:** విపక్ష ఎంపీల ఐఫోన్లకు హ్యాకింగ్ అలర్ట్ మెసేజ్‌లు రావడంపై కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ యాపిల్ సంస్థకు నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వ ప్రాయోజిత వ్యక్తులు హ్యాకింగ్‌కు ప్రయత్నిస్తున్నారని ధ్రువీకరించేందుకు ఏమైనా ఆధారాలు ఉంటే సమర్పించాలని యాపిల్‌కు జారీ చేసిన నోటీసుల్లో పేర్కొంది. కేంద్ర ఐటీ శాఖ కార్యదర్శి ఎస్.కృష్ణన్ నోటీసుల విషయాన్ని ధ్రువీకరించారు. మరోవైపు హ్యాకింగ్ ఆరోపణలపై భారత ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ.. కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పానెన్స్ టీమ్ ఆఫ్ ఇండియా విచారణ జరుపుతోందని తెలిపారు.

అంతకముందు విపక్ష ఎంపీల ఐఫోన్‌లకు అలర్ట్ మెసేజ్‌లు రావడంపై యాపిల్ స్పందించింది. నోటిఫికేషన్లను ప్రభుత్వ ప్రాయోజిత వ్యక్తులకు ఆపాదించలేమని పేర్కొంది. ఒక్కోసారి యాపిల్ ఫోన్లకు వచ్చే కొన్ని అలర్ట్ నోటిఫికేషన్లు నకిలీ హెచ్చరికలు కూడా అయి ఉండొచ్చు అని తెలిపింది.

తమ యాపిల్ ఫోన్లను హ్యాక్ చేసేందుకు ప్రభుత్వ ప్రాయోజిత వ్యక్తుల ద్వారా ప్రయత్నం జరిగిందని పలువురు విపక్ష నేతలు ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ మేరకు తమ ఐఫోన్లకు అలర్ట్ సందేశాలు వచ్చాయని వారు వెల్లడించారు. దీంతో ఈ ఘటన తీవ్ర దుమారం రేపింది. దీనిపై స్పందించిన కేంద్ర ఐటీ శాఖ.. హ్యాకింగ్ ప్రయత్నం జరిగినట్లు వెల్లువెత్తిన అనుమానాలపై 'సెర్ట్‌ఇన్' ద్వారా సమగ్ర సాంకేతిక విచారణ జరుపుతామని వెల్లడించింది.

## ఆ కంపెనీలు ఎవరి బినామీలో తేలాలి?: లంకా దినకర్



**విజయవాడ:** విద్యుత్ ప్రాజెక్టుల కేటాయింపు అక్రమాలపై ఏపీ ప్రభుత్వం స్పందనేదని భాజపా నేత లంకా దినకర్ ప్రశ్నించారు. విజయవాడలో మీడియాతో ఆయన మాట్లాడారు. " లక్షల ఎకరాల నిలువు దోపిడీకి తెరలేపుతూ జీవోలు ఇచ్చారు. రాయలసీమలో సుమారు 1.50 లక్షల ఎకరాలు దోచే ప్రయత్నం చేస్తున్నారు. షిర్డీసాయి, ఇండోసెల్ కంపెనీలు ఎవరి బినామీలో తేలాలి? అస్మదీయులకే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, మీటర్ల సప్లయ్ టెండర్లు ఇస్తున్నారు.

షిర్డీసాయి, ఇండోసెల్ కంపెనీలకు నిర్వహణ అనుభవమెంత? వారికి కట్టబెట్టిన ప్రాజెక్టుల విలువ ఎంతో చెప్పాలి. ఆ కంపెనీల ప్రమోటర్లు ఒక్కరే. సూట్‌కేసు కంపెనీల ద్వారా వచ్చే నిధులు ఎవరివో తేలాలి. పెట్టుబడుల సదస్సు ఒప్పందాలకు ముందే రాష్ట్ర ప్రభుత్వ జీవోలా? ఎవరితో మొదలైన ఒప్పందాలు ఎవరితో కొనసాగుతున్నాయి. అరబిందో కంపెనీకి 10 వేల ఎకరాలు కట్టబెడుతున్నారని సమాచారముంది. సుప్రీంకోర్టు తీర్పులను రాష్ట్ర ప్రభుత్వం తుంగలోకి తొక్కింది" అని దినకర్ ఆరోపించారు.

## ఫైబర్‌నెట్ కేసు దర్యాప్తులో వేగం పెంచిన సీఐడీ పోలీసులు

ఫైబర్ నెట్ కేసులో ఏపీ సీఐడీ పోలీసులు వేగం పెంచారు. ఈ కేసులో కీలకంగా మారిన టెరాసాఫ్ట్ సంస్థ ఆస్తులను అటాచ్ చేసేందుకు నిర్ణయించారు. పోలీసుల నిర్ణయానికి రాష్ట్ర హోం శాఖ అంగీకరించడంతో కోర్టు అనుమతికి దరఖాస్తు చేసుకున్నారు.ఫైబర్ నెట్ టెండర్లను నిబంధనలకు విరుద్ధంగా టెరాసాఫ్ట్ సంస్థకు కట్టబెట్టినట్టు సీఐడీ కేసు దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీంతో, సంస్థకు చెందిన పలు స్థిరాస్తులను అటాచ్ చేయాలని సీఐడీ భావించింది. ఈ మేరకు చేసిన ప్రతిపాదనలకు హోం శాఖ ఆమోదం తెలిపింది. పోలీసులు అటాచ్ చేయదలిచిన ఆస్తుల్లో గుంటూరులోని ఓ ఇంటి స్థలం, విశాఖపట్నంలోని ఓ ఫ్లాట్, హైదరాబాద్‌లో నాలుగు ప్లాట్లు, తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాలో వ్యవసాయ భూమి ఉంది. ఈ ఆస్తుల అటాచ్ మెంట్‌కు అనుమతి కోసం సీఐడీ పోలీసులు విజయవాడ ఏసీబీ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు.

## ఆంధ్రప్రదేశ్‌లో కమల వికాసం ఎప్పుడో .......!? అవసరం (రాజకీయ పార్టీల చరిత్ర)

సెల్ : 8522825622 నూకల సూర్యప్రకాష్

(నిన్నటి తరువాయి)

జాతీయవాద భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ హయాంలో మోడీగారు ప్రధానిగా ఉన్న కాలంలో మెజార్టీ, మైనార్టీల విషయంలో తేడాలు ఏమైనా ఉన్నాయా?

9. మనదేశంలోని అన్ని ప్రతిపక్షపార్టీలకు ఒకటే లక్ష్యం. మోడీని గద్దె దించేయాలి. మోడీ ఏమి చేశాడని గద్దె దించాలని అని అడిగితే సమాధానం ఉండదు. పోనీ! మోడీని గద్దె దించి, ఎవరు గద్దెను ఎక్కుతారు. అంటే సమాధానం

ఉండదు. పోనీ! మోడీని గద్దెదించి, మీరు ఏమి చేస్తారు అంటే సమాధానం లేదు. ప్రతిపక్ష పార్టీలన్నీ అధికారం కోసం దేశాన్ని పంచుకు తినడం కోసం మోడీని గద్దె దించాలని చూస్తున్నాయి. తస్మాత్ జాగ్రత్త జాగ్రత్త!

కేంద్రంలో ప్రభుత్వం సుస్థిరంగా ఉండాలంటే భవనానికి పిల్లర్లు ఎలాగో కేంద్రానికి రాష్ట్రాలు అటువంటివి. కేంద్రంలో బి.జె.పి. ప్రభుత్వం బలంగా

ఉండాలంటే రాష్ట్రాలలో కూడా బి.జె.పి. ప్రభుత్వాలు ఏర్పడాలి. అప్పుడే దేశం మొత్తం సుస్థిరంగా ఉంటుంది. ఎందుకంటే? ఏ పథకాన్ని, ఏ మార్పులను, ఏ అభివృద్ధిని, ఏ సంస్కరణలను అమలు చేయాలన్నా అవి రాష్ట్ర ప్రభుత్వం ద్వారానే సాధ్యం. కాబట్టి రాష్ట్రాలలో కూడా కమలం వికశించాలి. కాబట్టే ఆంధ్రప్రదేశ్‌లో కమల వికాశం ఎప్పుడో అవసరం.

ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ పార్టీల చరిత్ర

మన దేశంలో ఎన్నికలు ఎందుకు జరుగుతున్నాయో?

ఈ ఎన్నికలతో ఏం జరుగుతుందో?

ఈ ఎన్నికల్లో అభ్యర్థులు ఎందుకు పోటీ పడుతున్నారో?

ఈ అభ్యర్థులకు అండగా రాజకీయ పార్టీలు ఎందుకు ఉన్నాయో?

ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థికి ఆ రాజకీయ పార్టీతో ఉన్న సంబంధం ఏమిటో?

అసలు ఈ రాజకీయ పార్టీలు ఎలా? ఎందుకు ప్రారంభించబడ్డాయో?

ఈ రాజకీయ పార్టీల చరిత్ర ఏమిటో?

ఈ రాజకీయ పార్టీలను ఎవరు? ఎప్పుడు? ఎందుకు? ఎలా? ప్రారంభించారో?

ఈ రాజకీయ పార్టీల సిద్ధాంతాలు ఏమిటో?

ఈ రాజకీయ పార్టీల భవిష్యత్ ప్రణాళిక, లక్ష్యాలు ఏమిటో?

ఓటువేసే ఓటర్లలో చాలామందికి తెలియదు. ఆ ఆలోచనే ఉండదు. అలాగే ఎన్నికల్లో నిలబడే చాలామంది అభ్యర్థులకు కూడా తెలియదు. జెండా పట్టుకొని మోసే కార్యకర్తకు తెలియదు. అంతెందుకు కార్యకర్తలకే కాదు అనేక మంది నాయకులకు కూడా తాను ఉన్న పార్టీ చరిత్ర, సిద్ధాంతాలు ఏమిటో తెలియదు.

మరి అయితే ఏమి అర్థం చేసుకొని కార్యకర్తలు, నాయకులు ఆ పార్టీకోసం పని చేస్తున్నారు? అలాగే ఏమి అర్థం చేసుకొని ఆ పార్టీలకు ఓట్లు వేస్తున్నారు?

వీటి గురించి ప్రజలకు చెప్పే వ్యవస్థ లేదు, తెలుసుకునే స్థితిలో ప్రజలూలేరు. అందుకే సాధారణ ఓటరు దగ్గర నుండి నాయకుల వరకు చూసినట్లయితే వారి జీవన విధానం ఒకటి, వారి పార్టీ విధానం ఇంకొకటి.

దానిని సమర్థించుకునేందుకే అనుకుంటా సెక్యులర్ (లౌకిక వాదం) అనే ముసుగుతొడిగారు.

ఏది ఏమైనా ప్రతీ ఓటరుకు, కార్యకర్తకు, రాజకీయ నాయకుడికి దేశంలోని అన్ని పార్టీల పుట్టుక ప్రారంభించిన వ్యక్తులగురించి, పార్టీ లక్ష్యాలు, సిద్ధాంతాలు గురించి తప్పక తెలియాలి. అప్పుడే ఓటరు నిర్ణయం సరిగా ఉంటుంది.

అందుకే ఈ ప్రయత్నం.

మన దేశంలో రాజకీయ పార్టీల చరిత్రను చూసినట్లయితే బ్రిటీష్ పరిపాలనా కాలంలోనే మొట్టమొదటి రాజకీయ పార్టీ 1885లోనే ఆవిర్భవించింది. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామమ్ తరువాత ఈస్ట్ ఇండియా కంపెనీ పరిపాలన పోయి, భారతదేశ పరిపాలన నేరుగా బ్రిటన్ రాణి చేతులలోకి పోయింది. భారతదేశంలో బ్రిటన్ ప్రభుత్వం ఒక వైస్రాయ్‌ని నియమించి పూర్తిగా పరిపాలన సాగించింది.

భారతదేశాన్ని పాలిస్తున్న బ్రిటిష్‌వారు భారతీయుల అభిమతాలను, వారి ఆకాంక్షలను తెలుసుకుందుకు అదే సమయంలో భారతీయులను తమకు అనుకూలంగా మలుచుకుందుకు మరియు ఒక అనుకూల రాజకీయవ్యవస్థను స్థాపించి దానిని అదుపులో ఉంచుకొని తమ పరిపాలన సాగించటానికి ఒక విదేశీయుని ప్రోత్సాహించి, మొట్టమొదటి రాజకీయ పార్టీని కొందరు ఇంగ్లాండ్‌లో చదువుకొని వచ్చిన భారతీయులను కలుపుకొని 1885 లో స్థాపించారు. అదే కాంగ్రెస్ పార్టీగా పిలువబడే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్.

భారత జాతీయ కాంగ్రెస్ : పేరుకే ఇది భారత జాతీయ కాంగ్రెస్. ఇలా ఎందుకు అనవలసివచ్చిందంటే! పేరులోనే భారత జాతీయత కానీ! విదేశీయుల మెదళ్ళలోంచి పురుడు పోసుకున్న పార్టీ. ఇలా అంటే సాధారణ భారతీయులకే కాదు భారతీయులలో చాలా మంది మేధావులకు కూడా తెలియని విషయం. అలాగే నచ్చని విషయం.

ఏమిటంటే! కాంగ్రెస్ పార్టీని స్థాపించినది ఒక బ్రిటీష్ దేశస్థుడైన మాజీ అధికారి. ఆయనే అలన్ ఆక్టేవియన్ హ్యూమ్. 1885 వ సం.లో డిసెంబర్ 28వ తేదీన బొంబాయిలోని గోకుల్ దాస్ తేజ్ పాల్ సంస్కృత కళాశాలలో ఇంకో ఇద్దరు బ్రిటీష్ సభ్యులు విలియమ్ వెడ్డర్ బర్న్ మరియు జస్టిస్ జాన్ జార్డిన్‌లతో కలిసి 72 మంది ప్రతినిధులతో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌ను ప్రారంభించాడు.

ఎ.ఒ.హ్యూమ్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌ను ప్రారంభించడానికి ముందు 1885వ సంవత్సరం మే నెలలో బ్రిటన్ వైస్రాయ్ ఆమోదం పొందాడు. ఈ భారత జాతీయ కాంగ్రెస్ బ్రిటీష్ ప్రభుత్వంతో అనుబంధం కలిగి ఉంటుంది. అలాగే భారతీయ ప్రజాభిప్రాయాన్ని వినిపించే వేదికగా పనిచేస్తుందని హ్యూమ్ ప్రభుత్వానికి తెలియచేశాడు.

ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రారంభ ప్రతినిధులలో దాదాభాయి నౌరోజి, సురేంద్రనాథ్ బెనర్జీ, బద్రుద్దీన్ త్యాబ్జీ, ఫిరోజ్‌షా మెహతా, బొన్నర్జీ, ఎస్. ముదలి రామస్వామి, రొమేష్ చందర్‌దత్ మొదలైన భారతీయ ప్రముఖులు ఉన్నారు. (మిగతా రేపటి సంచికలో)

# వేగమే బలి తీసుకుంది



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విజయనగరం జిల్లాలో జరిగిన ఘోర రైలు ప్రమాదానికి వేగ నియంత్రణ పాటించక పోవడమే ప్రధాన కారణమని అధికారులు ప్రాథమికంగా తేల్చారు. అలమండ-కంటకాపల్లి రైల్వేస్టేషన్ల మధ్య ఆదివారం పలాస రైలును రాయగడ ప్యాసింజర్ వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ మార్గంలో ఆ రైలు కొన్నిచోట్ల తక్కువ వేగంతో ప్రయాణించాల్సి ఉండగా అధిక వేగంతో వెళ్లింది. ఈ విషయాన్ని 'స్పీడ్ రికార్డు'లో గుర్తించినట్లు సమాచారం. డ్యూటీ ఛార్ట్ ప్రకారం ఆ మార్గంలో రైలు కొన్ని చోట్ల 15 కి.మీ., మరికొన్ని చోట్ల 20 కి.మీ. వేగంతో వెళ్లాలి. వేగ నియంత్రణ హెచ్చరికలను పక్కన పెట్టి దూసుకువెళ్లడం వెనుక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో రైల్వే భద్రత కమిషనర్ ప్రణ్‌జీవ్ సక్సేనా... విశాఖ డీఆర్‌ఎం కార్యాలయంలో బుధవారం విచారణ చేపట్టారు. ప్రమాదంపై అన్ని విభాగాలకు చెందిన సిబ్బంది నుంచి ప్రణ్‌జీవ్ సక్సేనాతో పాటు తూర్పు కోస్తా జోన్ సీనియర్ అధికారుల కమిటీ వివరాలు సేకరించింది. అలమండ, కంటకాపల్లి స్టేషన్లలో ఆ రోజు, ముందు రోజు విధినిర్వహణలో ఉన్న సిగ్నల్, ఎలక్ట్రికల్, మెకానికల్, సివిల్ ఇంజినీరింగ్, లోకో పైలట్లు, స్టేషన్ మేనేజర్లు, గార్డులు, టీటీలతో పాటు గ్యాంగ్‌మన్లను విచారణకు పిలిచారు. వారికి 20 అంశాలతో కూడిన ప్రశ్నావళిని ఇచ్చారు. మొదటి రోజు 70 మంది నుంచి వివరాలు సేకరించారు. సుమారు 200 మంది నుంచి వివరాలు సేకరించి, తుది నివేదిక సమర్పించనున్నారు.

**పరిహారం అందజేత**

ప్రమాద బాధితులకు రైల్వేశాఖ పరిహారం అందించింది. మృతి చెందిన 13 మంది కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున, తీవ్రంగా గాయపడిన 14 మందికి రూ.2.5 లక్షల చొప్పున, పాక్షికంగా గాయపడిన 25 మందికి రూ.50 వేల చొప్పున ఆసుపత్రుల్లోనే చెక్కులు ఇచ్చినట్లు వాల్తేరు డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఏకే త్రిపాఠి ఓ ప్రకటనలో తెలిపారు.

**14కు చేరిన మృతుల సంఖ్య**

రైలు ప్రమాదంలో మృతుల సంఖ్య 14కు చేరింది. ఆదివారం నాటి దుర్ఘటనలో తీవ్రంగా గాయపడి, విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ఎం.లక్ష్మి(52) చెందినట్లు రైల్వే పోలీసులు వెల్లడించారు. లక్ష్మిది అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం తురువోలు.

# రహదారి మధ్య లో భారీగా గోతులు

**పెందుర్తి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ జోన్-8 పరిధిలోని పలు వార్డుల్లో అయిదేళ్ల కిందట ప్రారంభమైన భూగర్భ మురుగు నీటి వ్యవస్థ(యూజీడీ) పనులు నేటికీ పూర్తి కాకపోవడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. ఒకవైపు యూజీడీ, మరోవైపు గ్యాస్ పైప్‌లైన్లు, వివిధ కంపెనీలు కేబుల్స్ వేసేందుకు తరచూ తవ్వకాలు చేపట్టి వాటిని సకాలంలో పూర్తి చేయడంలేదు. దీంతో పెందుర్తి నుంచి గోపాలపట్నం పెట్రోల్ బంకు కూడలి వరకు బీఆర్టీఎస్ సేవా రహదారిలో ప్రయాణమంటే జనం హడలిపోతున్నారు.

**పాపయ్యరాజుపాలెం రోడ్డుపై మట్టి కుప్పలు**

**పోటా పోటీగా తవ్వకాలు..**

తొలుత యూజీడీ పైపులైన్ల కోసం పెందుర్తి బీఆర్టీఎస్ సేవా మార్గాలను తవ్వడం ప్రారంభించారు. మొదట గొట్టాలు అమర్చి గోతులు పూడ్చారు. కొన్నాళ్ల తర్వాత మరోసారి తవ్వి సంపులు ఏర్పాటు చేశారు. మరోవైపు పెందుర్తి మీదుగా ఎన్ఏడీ కూడలి వరకు ఐవోసీఎల్ గ్యాస్ పైపులైన్ ఏర్పాటు కోసం తవ్వకాలు చేపట్టి పనులు పూర్తి చేశారు. మళ్లీ ఏమైందో ఏమో తాజాగా పాపయ్యరాజుపాలెం పరిసర ప్రాంతాల్లో భారీగా గోతులు తవ్వి వదిలేశారు. వారాలు గడుస్తున్నా నేటికీ పూడ్చలేదు. మరోవైపు ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్ (ఓఎఫ్‌సీ)ను అమర్చేందుకు టెలికాం సంస్థలు తవ్వకాలు చేపట్టాయి. దీంతో మధ్య దారికి ఇరువైపులా ఉన్న సేవామార్గాలు పూర్తిగా గోతులమయంగా మారాయి. ఎక్కడ చూసినా రోడ్లు అతుకులబొంతలా కనిపిస్తున్నాయి.

రూ. కోట్ల ప్రజాధనం వృథా: దాదాపు ఆరు నెలల క్రితం 'జీ20' సన్నాహక సదస్సుల నేపథ్యంలో అతిథులొస్తున్నారని రోడ్లను సుందరంగా మార్చే పనులు చేపట్టారు. అందులో బీఆర్టీఎస్ రహదారిలోని గోతులను తారుతో పూడ్చారు. ఇంతలోనే మళ్లీ యూజీడీ, గ్యాస్ పైపులైన్ల కోసం మరోసారి తవ్వకాలు చేపట్టారు. సేవా రోడ్లు గుంతలతో ఉండగా.. బాగున్న మధ్య దారిని మాత్రం రూ.కోట్లు ఖర్చు చేసి కొత్తగా నిర్మించడంపై ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రముఖులు ప్రయాణించే మధ్య దారిని బాగు చేసుకుని సామాన్యుల వెళ్లే సేవా మార్గాలను నిర్లక్ష్యం చేశారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వేపగుంట కూడలి, కృష్ణరాయపురం, పాపయ్యరాజుపాలెం, సుజాతనగర్, చినముషిడివాడ కూడళ్లు, పెందుర్తి పాత పీహెచ్‌సీ సమీపంలో భారీ గుంతల వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఎవరూ నోరు విప్పొద్దు

విజయనగరం జిల్లా కంటకాపల్లి స్టేషన్ దాటిన తరువాత జరిగిన రైలు ప్రమాదంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మానవ తప్పిదం వల్లనే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించినప్పటికీ ఏదో దాచడానికి ఉన్నతస్థాయిలో ప్రయత్నం చేస్తున్నారనే చర్చ జరుగుతోంది. అధికారులు వ్యవహరిస్తున్న తీరు కూడా దానిని బలపరుస్తోంది. ప్రమాదానికి దారితీసిన కారణాలు తెలుసుకోవడానికి మీడియా ప్రతినిధులు రైల్వే అధికారులు, సిబ్బందిని సంప్రదించగా.. ఏ ఒక్కరూ నోరు విప్పడం లేదు. తాము మాట్లాడకూడదని, విచారణ అధికారులే అసలు విషయం ప్రకటిస్తారని చెప్పి తప్పించుకుంటున్నారు. కొందరైతే... 'ఎవరూ దీనిపై మాట్లాడవద్దు' అంటూ విశాఖపట్నం డీఆర్‌ఎం ఆదేశించారని చెబుతున్నారు. ఏమీ లేకపోతే ఎందుకు అంత భయపడుతున్నారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. విజయనగరం జిల్లాలోని కంటకాపల్లి, అలమండ స్టేషన్ల మధ్య ఈ ప్రమాదం జరగ్గా, వెంటనే ఆ రెండు స్టేషన్లలో సిబ్బందిని పక్కన పెట్టి, వేరే వారితో ఆ స్టేషన్లను నడిపిస్తున్నారు. పెద్ద ప్రమాదం జరిగిందనే ఒత్తిడికి గురై మరిన్ని తప్పులు చేసే అవకాశం ఉందని, అందుకే వారిని కొద్దిరోజులు పక్కన ఉంచారని చెబుతున్నారు. ఆ రోజు సరిగ్గా ఏమి జరిగిందో వారు ఎవరికైనా చెబితే సమస్యలు ఎక్కువవుతాయనే తప్పించారని మరికొందరు అంటున్నారు.

**కంటకాపల్లిలో స్పెషల్ మెసేజ్**

సింహాచలం - విజయనగరం మార్గంలో కొన్ని నెలల క్రితమే ఆటోమెటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ ప్రారంభించారు. అది సక్రమంగా పనిచేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఆదివారం సాయంత్రం ఆ మార్గంలో ముందు వెళ్లిన పలాస పాసింజర్ రైలు అలమండ వద్ద ఆగడానికి కారణం కూడా అదే సమస్య అని రైల్వే వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గత కొద్దిరోజులుగా ఆ సమస్య ఉన్నా దానిని పూర్తిస్థాయిలో నివారించకుండా రైళ్లను నడుపుతున్నట్టు సమాచారం. ఇదిలా ఉంచితే, ఆ తరువాత అదేమార్గంలో వచ్చిన రాయగడ పాసింజర్ రైలు కంటకాపల్లి స్టేషన్‌లో ఆగింది. అక్కడి స్టేషన్ మాస్టర్ ఆ రైలు లోకో పైలట్‌కు ఓ 'ప్రైవేటు నంబరు' ఇచ్చి, ముందుకు వెళ్లాలని సూచించారని రైల్వే యూనియన్ నాయకులు చెబుతున్నారు. సాధారణంగా ఆటో సిగ్నలింగ్ వ్యవస్థ ఉన్నచోట ఇలాంటి ప్రైవేటు నంబర్లు ఇవ్వరు. కానీ ఇచ్చారంటే.. దానికి కారణం ఉండి ఉంటుందని, అందుకే రైలును ముందుకు సాధారణ వేగంతో పొనిచ్చి ఉంటారనే వాదన వినిపిస్తోంది.

**ప్రైవేటు నంబరు అంటే...?**

ఏదైనా ప్రత్యేక సమాచారం లోకో పైలట్లకు ఇవ్వాలనుకున్నపుడు స్టేషన్‌మాస్టర్లు తమ దగ్గర ఉన్న లాగ్‌బుక్‌లో సీరియల్ నంబరు వేసి, దానిపై సమాచారం రాసి, ఓ కాపీని లోకో పైలట్‌కు, మరో కాపీని గార్డుకు అందజేస్తారు. ఇంకో కాపీ స్టేషన్‌లో ఉంచుతారు. ఆ మెసేజ్‌పై వేసే నంబరునే 'ప్రైవేటు నంబరు'గా వ్యవహరిస్తారు. అయితే ఆటోమెటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ ఉన్న చోట ఇలాంటి ప్రత్యేక మెసేజ్‌ల అవసరం రాదు. కానీ ఇక్కడ వచ్చిందని సమాచారం. కంటకాపల్లి నుంచి ముందుకు వెళ్లడానికి గ్రీన్‌సిగ్నల్ రానప్పుడు... స్టేషన్‌మాస్టర్ ఇచ్చిన ప్రత్యేక మెసేజ్ ఆధారంగా రాయగడ రైలును ముందుకు నడిపి ఉండవచ్చునని యూనియన్ నాయకులు చెబుతున్నారు. ఆ లోకో పైలట్‌కు ఇచ్చిన ప్రైవేట్ నంబరులో ఏమి సమాచారం ఉందో విచారణ అధికారులే వెల్లడించాల్సి ఉంది.

**శిక్షణ కావాలని అనేకసార్లు వినతి**

సింహాచలం - విజయనగరం మధ్య కొన్ని నెలల క్రితమే ఆటో మేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. దీనిని పలాస వరకు పొడిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో లోకో పైలట్లకు ఇంటెన్సివ్ ట్రైనింగ్ ఇవ్వాలని ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ కొద్ది కాలంగా డిమాండ్ చేస్తోంది. ఇటీవల భువనేశ్వర్ నుంచి వచ్చిన జనరల్ మేనేజర్‌కు కూడా దీనిపై ఓ వినతిపత్రం అందజేసింది. అంటే సరైన అవగాహన, పూర్తిస్థాయి శిక్షణ లేకుండా లోకో పైలట్లతో రైళ్లను నడుపుతున్నారా? అనే అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా ఇలా జరగదు. కానీ అసోసియేషన్ డిమాండ్ చేస్తున్నదంటే మరింత శిక్షణ అవసరం ఉన్నట్టేనని భావించాలి.

**గార్డు కూడా కంట్రోల్ చేయొచ్చు**

ప్రతి పాసింజర్ రైలులో చివరి పెట్టెలో గార్డు ఉంటారు. దానిని బ్రేక్ వ్యాన్‌గా వ్యవహరిస్తారు. గార్డును ఇప్పుడు ట్రైన్ మేనేజర్ అంటున్నారు. మార్గంలో సూచించిన నిబంధనల ప్రకారం రైలు నడుస్తున్నదా? లేదా? అనేది చూడాల్సి ఉంటుంది. భద్రతా నియమాలు పాటించాలి. వాకీటాకీ ద్వారా లోకోపైలట్‌తో సంభాషిస్తూ సమాచారం ఇచ్చి పుచ్చుకోవాలి. గార్డు కేబిన్‌లో వ్యాక్యూమ్ బ్రేక్, హ్యాండ్ బ్రేక్ అని రెండు ఉంటాయి. రైలు ప్రమాదకర పరిస్థితుల్లో ఉందని గమనించినప్పుడు ఆ రెండింటిని ఉపయోగించి వేగాన్ని నియంత్రించాల్సి ఉంటుంది. విజయనగరం జిల్లాలో ప్రమాదానికి కారణమైన రాయగడ రైలులో లోకో పైలట్, అసిస్టెంట్ లోకోపైలట్ మరణించగా, ముందున్న పలాస రైలులో గార్డు మరణించారు. రాయగడ రైలులో గార్డు ఢిల్లేశ్వరరావు మాత్రం సురక్షితంగా బయటపడ్డారు. ఆయనతో 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' మాట్లాడింది. ప్రమాదానికి దారి తీసిన కారణాలు ఏమిటని ప్రశ్నించగా, వాటిపై తాము మాట్లాడకూడదని ఆయన చెప్పారు. ప్రమాదం జరిగిన తరువాత సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్నానని, అధికారులు రిలీవ్ చేశాకే ఇంటికి వచ్చానని వివరించారు. కంటకాపల్లిలో స్టేషన్ మాస్టర్ ఇచ్చిన ప్రైవేటు మెసేజ్‌లో ఏమున్నదో గార్డుకు కూడా తెలిసే అవకాశం ఉందని చెబుతున్నారు.

## మంత్రి రాజన్న దొరకు స్వాగతం పలికిన పైలా




**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గం లో ఎస్సీ / ఎస్టీ / బీసీ మరియు మైనారిటీ వర్గాల అభ్యున్నతికి సామాజిక సాధికార బస్సు యాత్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , పంచాయతీ రాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు నియోజకవర్గం లో గురువారం ప్రారంభం కానున్న సందర్భంగా సభ వేదిక వద్దకు విచ్చేసిన అనకాపల్లి జిల్లా ఇంచార్జి మంత్రి , ఉప ముఖ్యమంత్రి పిడక రాజన్న దొర కు రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు , పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు ఘన స్వాగతం పలికిశాలువాతో సత్కరించారు.

## కసింకోట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈ యేటి పంట మేటి గా పండుతుందని గంపెడాశతో పంట వేసింది మొదలు వర్షం కోసం ఆకాశం వైపు ఆశతో ఎదురు చూసిన రైతులకు నిరాశ ఎదురైంది. సాగు చేసిన పంట చేతికి అందే పరిస్థితి లేదని ఆందోళన లో రైతులు కొట్టు మిట్టాడుతున్నారు. మండలం లో అన్ని గ్రామాల రైతుల పరిస్థితి దయనీయంగా తయారైందని ప్రస్తుత వరిపంట పై మండల రైతులను వివరాలు అడిగి తెలుసుకుని పంట పొలాలలో పంటను పరిశీలించిన జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి ,రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిని శ్రీనివాసరావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సంక్షోభ పరిస్థితిని అధికార యంత్రాంగం పర్యవేక్షించి, జిల్లా రైతులను కశింకోట మండలాన్ని కరువు మండలం గా ప్రకటించి మండలంలోని అన్ని గ్రామాల రైతులకు తక్షణ సాయం అందించి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

## 24 న హిందూ సాంప్రదాయం కళలు ప్రదర్శన

ప్రతీ గ్రామంలో హిందూ సాంప్రదాయం కళలను ప్రదర్శించే వారిని అందరినీ మండల కేంద్రంలోని ఒక చోటికి చేర్చి వారి వారి కళలను ప్రదర్శించటం ,ఆ కళాకారులను సత్కరించుకోవటం జరుగుతుందని ఈ కార్యక్రమం గురించి ఇప్పటి నుండే గ్రామాల్లో కళాకారులకు తెలియజేయాలని "సమరసతా సేవా ఫౌండేషన్" అనకాపల్లి జిల్లా ధర్మప్రచారకులు నక్కా సత్యన్నారాయణ అన్నారు. రాంబిల్లి మండల సమావేశం పైడమ్మ ఆలయం లో జరిగింది. ఈ కార్యక్రమములో కార్తీక పౌర్ణమి రోజు చంద్రకిరణాల ద్వారా జాలువారే అమృతాన్ని వెన్నెల లో పాలు మరిగించటం ద్వారా సేకరించి అందరికీ పంచటం, దీపాలంకరణ మరియు ఎక్కువ సంఖ్యతో సామూహిక హారతి నిర్వహించాలని,అందరిని భాగస్వాముగా చేర్చాలన్నారు.9 ,23 తేదీలలో ఏకాదశికి నగర సంకీర్తన చెయ్యాలని,ప్రతీ గ్రామములో మన ధర్మానికి దూరమైన వారిని గుర్తించాలని, వారిని మన ధర్మానికి దగ్గర చేసే ప్రయత్నం చెయ్యాలన్నారు.

ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు, మండల కన్వీనర్ సూరాడ నూకరాజు,కో కన్వీనర్ల చింతకాయల గగన్ కుమార్ ,ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గూడురు ఎమ్మెల్యే ఇంట్లో ఆగంతకుడి వీరంగం

**గూడూరు:** తిరుపతి జిల్లా గూడూరు పట్టణ సొసైటీలోని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు ఇంటిపై బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని ఆగంతకుడు జొరబడ్డారు. ఇంటి ఆవరణంలోని ఫర్నీచర్ ధ్వంసం చేశాడు. ఇంటి బయట ఉన్న నాలుగు ఫ్లెక్సీలను చింపివేశాడు. వరండాలో టేబుల్, ఫ్యాన్ పగులగొడుతున్న శబ్దం రావడంతో అక్కడ పనిచేసే మహిళ గట్టిగా కేకలు వేసింది. దీంతో గుర్తు తెలియని దుండగుడు పరారయ్యాడు.

ఎమ్మెల్యే ఇంట్లో లేని సమయంలో ఈ దాడి చోటుచేసుకోవడం పలు అనుమానాలకి దారితీస్తుంది.ఈ సంఘటనతో గూడూరు పట్టణంతో పాటు నియోజకవర్గ ప్రజలు, అధికారులు ఉలిక్కిపాటుకు గురైయ్యారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. జనసేన పార్టీకి చెందిన వ్యక్తి ఈ వీరంగం చేసినట్లు సమాచారం. ఎమ్మెల్యే తనపై హత్యాయత్నం చేయాలని ప్రణాళిక సిద్ధం చేయడంతోనే ఈపని చేశానని పోలీసులకు ఆగంతకుడు తెలిపారు.

### తిరునెల్వేలిలో 2 షెడ్యూల్డ్ కుల యువకులపై దాడి, బట్టలు విప్పి, మూత్ర విసర్జన చేసినందుకు 6గురి అరెస్టు

తిరునెల్వేలి: ఇద్దరు షెడ్యూల్డ్ కులాల యువకులపై దాడి చేసి, బట్టలు విప్పి, మూత్ర విసర్జనకు పాల్పడ్డారని ఆరోపిస్తూ మధ్యంతర కులానికి చెందిన ఆరుగురిని తమిళనాడు పోలీసులు అరెస్టు చేసినట్లు పోలీసు అధికారులు బుధవారం తెలిపారు. షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల (అత్యాచారాల నిరోధక) చట్టం కింద బాధితుల ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన తచ్చనల్లూరు పోలీసులు తాజైయూత్తుకు చెందిన పొన్నుమణి (25)ని అరెస్టు చేశారు నల్లముత్తు (21), ఆయిరామ్ (19), రామర్ (22), శివ (22), మరియు లక్ష్మణన్ (22) అందరూ పాలయంకోట్టై సమీపంలోని తిరుమలైకొజుంతుపురానికి చెందినవారు.

బాధితులు స్నానం చేసేందుకు తామిరభరణికి వెళ్లారు

అక్టోబరు 30న మణిమూర్తీశ్వరానికి చెందిన బాధితులు మనోజ్‌కుమార్, అతని స్నేహితుడు మారియప్పన్ స్నానానికి తామిరబరణికి వెళ్లిన సమయంలో ఈ ఘటన జరిగింది.

నిందితులు వారిని ఆపి వారి స్వస్థలం మరియు కులం గురించి అడిగారు.

## తగరపువలస, నగరపు వీధిలో అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తగరపువలస ,నగరపు వీధి గాంధీ బొమ్మ విగ్రహం వద్ద శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గా దేవి దసరా ఉత్సవములు సంధర్భంగా కాణిపాక యూత్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గౌరవ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద కౌంటర్ ప్రారంభించి, భక్తులకు కాసేపు స్వయంగా వడ్డించారు. అమ్మవారి దయతో అందరూ సంతోషంగా ఉండాలని , భక్తి భావంతో కలసిమెలసి ఒకెల్ కుటుంబంగా జీవించాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు జగ్గుపల్లి ప్రసాద్, తమ్మిన రాము, తమ్మిన్ ఆంజనేయులు, నాగేశ్వర రావు, దుక్క బత్తి (పోతన్న), జగ్గుపల్లి కనకారావు, ఎల్లయ్య, పాల్గొన్నారు.

## స్కేటింగ్ క్రీడాకారిణి గ్రీష్మకు ముఖ్యమంత్రి అభినందన



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్కేటింగ్ క్రీడాకారిణి, ఆసియన్ క్రీడల విజేత గ్రీష్మ దొంతరను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభినందించారు. ఆమె ఆట తీరును, సాధించిన విజయాలను, ప్రతిభను ప్రశంసించారు. ఒక్క రోజు పర్యటనలో భాగంగా గురువారం విశాఖపట్టణం వచ్చిన ముఖ్యమంత్రిని నగరానికి చెందిన గ్రీష్మ దొంతర తన తండ్రితో పాటు మధురవాడ ఐటీ హిల్పైన హెలీప్యాడ్ వద్ద కలిసింది. స్కేటింగ్ విభాగంలో తను సాధించిన విజయాల గురించి వివరించింది. ఇప్పటి వరకు వివిధ స్థాయిల్లో 105 మెడల్స్ సాధించానని, ఇటీవల చైనాలో జరిగిన 19వ ఆసియన్ క్రీడల్లో భాగస్వామ్యం అయ్యానని మూడు పతకాలు సాధించి 16వ స్థానంలో నిలిచానని పేర్కొంది. తను సాధించిన మెడళ్లను ముఖ్యమంత్రికి చూపించి మురిసిపోయింది. గ్రీష్మ విజయాల గురించి తెలుసుకున్న ముఖ్యమంత్రి శెభాష్ తల్లీ అంటూ చిరునవ్వుతో తలపై నెమరుతూ జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వాదం అందించారు.

## ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన నగర మేయర్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి విశాఖ పట్నం విమానాశ్రయం లో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి గురువారం ఘన స్వాగతం పలికారు. గురువారం ఐసిఐడి సదస్సుకు హాజరయ్యేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖ నగరానికి విచ్చేయుచున్న సందర్భంగా ఆయనకు నగర మేయర్ ఘన స్వాగతం పలికారు.

## సొంత నిధులతో క్రీడాకారులకు యూనిఫామ్లు పంపిణీ చేసిన ఎంపిపి



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మున్సిపాలిటీ పరిధిలో గల కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న అండర్ 14,అండర్ 17 బాడ్మింటన్ శిక్షణా తరగతులకు హాజరైన క్రీడాకారులు (బాలురు,బాలికలకు) గురువారం నాడు యలమంచిలి మండల ఎంపీపీ తన సొంత నిధులతో కొనుగోలు చేసిన స్పోర్ట్స్ యూనిఫామ్ లను పంపిణీ చేశారు.ఆయన స్వతహాగా చిన్నతనం నుంచి స్పోర్ట్స్ కి ఎక్కువగా ప్రాముఖ్యతనిచ్చి క్రికెట్, వాలీబాల్, ఫుట్ బాల్,బాడ్మింటన్, వివిధ గేమ్స్ కు సంబంధించిన టోర్నమెంట్లలో పాల్గొనేవారు.శిక్షణ పొందుతున్న బాల బాలికలకు తన సొంత నిధులతో స్పోర్ట్స్ యూనిఫామ్ లు పంపిణి చేసి ఆయనకు స్పోర్ట్స్ పై ఉన్న మక్కువను చూపించారని పలువురు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఎమ్ ఈ ఓ అరుణ్ కుమార్,కౌన్సిలర్లుపిట్టా సత్తిబాబు, రాపేటి సంతోష్, రేగుపాలెం సర్పంచ్ రాజాన మహాలక్ష్మి శ్రీను,రూరల్ వైసీపీ అధ్యక్షులు కొల్లి త్రినాధ్,కో-అప్షన్ సభ్యులు దూది నర్సింహమూర్తి,పాఠశాల ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు వీర,తాడి ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయింపు పై సానుకూలంగా స్పందించిన సీఎం జగన్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గ సభ్యులు ముఖ్యమంత్రి జగన్ కు వినతి పత్రం అందజేశారు. విశాఖ వచ్చిన ముఖ్యమంత్రి జగన్ ను గురువారం ఉదయం ఐటీ హిల్స్ హెలిప్యాడ్ వద్ద సొసైటీ గౌరవ అధ్యక్షులు కే.జి.రాఘవేందర్ రెడ్డి, అధ్యక్షులు బి . రవికాంత్ లు కలిసి తమ సొసైటీ ద్వారా రిజిస్టర్ అయిన అక్రిడేటెడ్ జర్నలిస్టుల వివరాలను ఆయనకు అందజేశారు. ఈ ఏడాది అక్రిడేషన్ ఉన్న జర్నలిస్టుల వివరాలు, 2006 నుంచి 2022 వరకు వివిధ సంవత్సరాల్లో అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టుల వివరాల జాబితాను ఆయనకు అందజేశారు. సుమారు 18 ఏళ్లుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి జగన్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి ధనుంజయ రెడ్డి కి సూచించారు. విశాఖలో ఉన్న అక్రిడేటెడ్ జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ని కలిసిన వారిలో విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కె.మురళీ కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేసి లో ఓల్టేజి సమస్య పరిష్కరించండి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం ప్రాంతంలోగల శ్రీ జగన్నాథస్వామివారి ఆలయం ప్రాంతం లో గత కొంతకాలంగా లో-ఓల్టేజ్ సమస్యతో ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కొత్త విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేసి తక్షణమే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ కోరారు. ఈ మేరకు గురువారం స్థానిక గవరపాలెం కరెంట్ ఆఫీసులో డివిజనల్ ఇంజినీర్ వారికి ఈ ప్రాంత ప్రజలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ ఇక్కడ గల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ నెం. ఎస్ఎస్/64/ఎ యొక్క లోడ్ సరిపోకపోవడంతో ఇళ్లకు తగిన విద్యుత్ సరఫరా జరగడంలేదన్నారు. సుమారు గత 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ ను ఇప్పటికీ వినియోగిస్తున్నారని, దీంతో అప్పటి నుంచి ఈ ప్రాంతంలో జనాభాతో పాటుగా విద్యుత్ కనెక్షన్లు కూడా విపరీతంగా పెరిగాయి అన్నారు. అప్పటి పాత ట్రాన్స్ ఫార్మర్ నుండి ఈ ప్రాంతంలో విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. దీంతో ఏ ఒక్క ఇంటికి కనీస అవసరానికి కూడా విద్యుత్ సరఫరా జరగడంలేదన్నారు. ఇప్పుడు అందే విద్యుత్ ద్వారా కనీసం ఫ్యాన్ కూడా పూర్తిస్థాయిలో తిరగలేని పరిస్థితి ఉందన్నారు. ఇక ఏసీలు, మిక్సీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మిషన్లు వంటి ఇతర విద్యుత్ పరికరాలు లో-ఓల్టేజి కారణంగా అస్సలు పనిచేయడమే లేదని, దీంతో చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అలాగే ఈ ప్రాంతం లోగల లో-ఓల్టేజి సమస్య పరిష్కారానికి మరొక చోట కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు జగన్నాథస్వామి వారి ఆలయం వద్ద స్థలం గుర్తించడం జరిగిందని, ఈ స్థలంలో కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తే లో-ఓల్టేజి సమస్యకు శాశ్వత పరిష్కారం కలుగుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని. తక్షణమే ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని రత్నాకర్ కోరారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు స్థలం పరిశీలించి తక్షణమే సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని విద్యుత్ అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగన్నాథస్వామి ఆలయ చైర్మన్ దాడి ఈశ్వరరావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ సిలపరశెట్టి బాబీ, మళ్ల రామచంద్రరావు, పీఎంఎస్‌కే నాయుడు, కొణతాల పరదేశినాయుడు, బొడ్డపాటి చినరాజారావు, దాడి గిరి, కొణతాల త్రినాధరావు, అచ్యుతరావు, సతీష్, కోటిపల్లి శ్రీను, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఇలాంటి కొడుకు ఉంటేనేం.. లేకుంటేనేం..?




నవమాసాలూ మోసి కని పెంచిన తల్లి.. జీవితాంతం తన పిల్లల సంక్షేమమే తన సంతోషంగా బతుకుతుంది. అయితే కొందరు పిల్లలు మాత్రం తల్లిదండ్రుల పట్ల కనీస ప్రేమ కూడా చూపకుండా బాధపెడుతుంటారు. మరికొందరైతే మరింత రాక్షసంగా ప్రవర్తిస్తుంటారు. ఇలాంటి...

నవమాసాలూ మోసి కని పెంచిన తల్లి.. జీవితాంతం తన పిల్లల సంక్షేమమే తన సంతోషంగా బతుకుతుంది. అయితే కొందరు పిల్లలు మాత్రం తల్లిదండ్రుల పట్ల కనీస ప్రేమ కూడా చూపకుండా బాధపెడుతుంటారు. మరికొందరైతే మరింత రాక్షసంగా ప్రవర్తిస్తుంటారు. ఇలాంటి ఘటనలు నిత్యం మన కళ్లముందు జరుగుతూనే ఉంటాయి. తాజాగా, హర్యానాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. వృద్ధాప్యంలో తల్లికి ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూసుకోవాల్సింది పోయి.. చివరకు దారుణంగా హత్య చేశాడు. స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించిన ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే..

హర్యానాలోని రోహతక్ జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానిక ఆజాద్‌గఢ్ సమీపంలోని అమృత్ కాలనీకి చెందిన కాంత (65) అనే వృద్ధురాలు.. తన కుమారుడు సంజయ్‌తో కలిసి ఉంటోంది. ఇదిలావుండగా, సంజయ్ చాలా కాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఏ పనీ చేయకుండా ఇంటి వద్దే ఉంటూ.. తన తల్లితో డబ్బులు తీసుకుంటూ జల్సాలు చేసేవాడు. ఇటీవల అతను ఇంకా దిగజారిపోయాడు. దీంతో కాంత.. తరచూ కొడుకును "ఏదైనా జాబ్ చూసుకోవచ్చు కదా".. అంటూ మందలిస్తూ ఉండేది.

తాజాగా, మంగళవారం రాత్రి కూడా కొడుకు తాగి రావడంతో తల్లి మందలించింది. వెంటనే ఏదైనా పనిలో చేరమంటూ గట్టిగా చెప్పింది. దీంతో కోపోద్రిక్తుడైన సంజయ్.. వంట గదిలోని పాన్ తీసుకుని తల్లిపై విచక్షణారహితంగా దాడి చేశాడు. ఈ దాడిలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని, మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని పరారీలో ఉన్న సంజయ్ కోసం గాలిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది.

## 4వ జోన్ లో బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 4వ జోన్ కు సంబంధించిన దిగువ తెలుపబడిన దుకాణాలకు, కళ్యాణ మండపాలకు, క్యాంటీన్ కు తేదీ. 16.11.2023న ఉదయం 11.00 గంటలకు 4వ జోన్ కార్యాలయంలో బహిరంగ వేలం జరుపబడునని జోనల్ కమిషనర్ శివప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. వార్డు నెంబర్-35 లో స్ప్రింగ్ రోడ్డు వద్ద ఉన్న డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయం కింద అంతస్తులో 9, 10, 11, 12, 13 (జనరల్), 15 (ఎస్.సి.), మొదటి అంతస్తులో 1(ఎస్.సి), 2(ఎస్.సి), 3 నుండి 7 వరకు, 9 నుండి 14, 15(జనరల్), వార్డు నెంబర్-31లో జగదాంబ వాణిజ్య సముదాయం నందు 3, 4, 5, 14, 13(ఎస్.టి), వార్డు నెంబర్-35లో ఓల్డ్ బస్టాండ్ పేజ్-2 దుకాణం నెంబర్లు 1 నుండి 6, 8, 10, 11,13, 14, 15(జనరల్), 7(ఎస్.సి), 9(ఎస్.టి), 12(ఎస్.సి), వార్డు నెంబర్-39లో లక్ష్మి టాకీస్ దగ్గర పద్మ నగర్ వాణిజ్య సముదాయములో 1, 3, 6, 7, 11, 12(జనరల్), 8(ఎస్.సి), 31వ వార్డులో జోన్-4 జివిఎంసి ఆఫీసు వద్ద సూర్యాభాగ్ వాణిజ్య సముదాయం నందు 8 (గ్రౌండ్ ఫ్లోర్), మొదటి అంతస్తు దుకాణం-9, వార్డు నెంబర్-37 లోని రెల్లి వీధి వాణిజ్య సముదాయంలోని దుకాణం నెంబర్ 1, 2, 37వ వార్డులో అంబేద్కర్ కళ్యాణ మండపం, రెల్లి వీధి షిప్ మార్కెట్ (రోడ్ సైడ్) లకు బహిరంగ వేలంపాట నిర్వహించబడును. కావున ఆసక్తి గల వ్యక్తులు, సంస్థలు పైన తెలుపబడిన తేదీలలో 4వ జోనల్ కార్యాలయంలో జరుగు వేలంపాటలో పాల్గొన వలసినదిగా జోనల్ కమిషనర్ తెలియజేశారు. పూర్తి వివరాలు కొరకు 4వ జోన్ కార్యాలయపు పనివేళలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు పర్యవేక్షణ అధికారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది.

## హెటరో వద్ద 696 రోజులకు చేరుకున్న మహాశాంతియుత ధర్నా




నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం లో మందులు కంపెనీ న్యాయస్థానం లో కేసు విచారణ లో ఉంటుండగా హెటిరో డ్రగ్స్ కంపెనీ యాజమాన్యం పైపులైను వేయడానికి న్యాయ స్థానాన్ని దిక్కరించడమే అవుతుందని మేము చేసే పోరాటానికి న్యాయ స్థానము అండగా ఉంటాదని, న్యాయ స్థానములో మాకు న్యాయం జరుగుతుందని నమ్మకం మాకు ఉందని తెలిపారు.16 సంవత్సరాలుగా హెటిరో డ్రగ్స్ యాజమాన్యం చుట్టూ ఉన్న వనరులను దోసుకుంటూ, పర్యావరణానికి హాని కలిగిస్తూ, అనేక మంది మరణానికి కారణమై, మత్స్యకారుల పొట్టలు కొట్టి, ఉపాధి లేకుండా చేసి తీవ్రంగా అన్యాయం చేశారని ఇలా ఎంతకాలం ఈ విధంగా దోసుకుంటారని, దీనిని సాగనీయమని తెలిపారు.ధర్నా లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్, నాయకులు, జి.స్వామి, బి.దార్ల, వి.శ్రీను, పొసయ్య, బి.నానాజీ భూలోక, కె.తాతీలు, ఎం.మహేష్ కె.కాశీరావు, ఆర్.నూకరాజు, సిహెచ్.సోమేష్, బి.నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర సరిహద్దు అంశాలపై కేంద్ర ఎన్నికల కమీషన్ సిఎస్ లతో వీడియో సమావేశం

అమరావతి,2 నవంబరు:ఈనెలలో జరగనున్న 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అంతర్ రాష్ట్ర సరిహద్దు అంశాలపై గురువారం ఢిల్లీ నుండి ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఇతర కమీషనర్లతో కలిసి ఆయా రాష్ట్రాలు,సరిహద్దు రాష్ట్రాల సిఎస్,డిజిపి,సిఇఓ ఇతర అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కేంద్ర చీఫ్ ఎలక్షన్ కమీషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ రానున్న తెలంగాణా, రాజస్థాన్, చతీష్ఘడ్, మధ్యప్రదేశ్,మిజోరం ఎన్నికలు పూర్తి పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఆయా రాష్ట్రాలు కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదే విధంగా ఎన్నికలు జరిగే రాష్ట్రాల సరిహద్దు రాష్ట్రాలు కూడా పూర్తి సహాయ సహకారాలు అందించాలని సిఇసి రాజీవ్ కుమార్ సూచించారు.ముఖ్యంగా అక్రమంగా మద్యం రవాణా,డబ్బు రవాణా నియంత్రణకు చెక్కు పోస్టులు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన తనిఖీలు చేయాలని చెప్పారు.

ఈసమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెలలో ఎన్నికలు జరగనున్న తెలంగాణా అధికారులతో సమన్వయంతో ఉన్నామని వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధం చర్యలు తీసుకుంటామని వివరించారు.అదే విధంగా వివిధ అక్రమ రవాణాను నియంత్రించేందుకు తెలంగాణాతో సరిహద్దు గల జిల్లాల్లో అవసరమైన చెక్కు పోస్టులను ఏర్పాటు చేసి ముమ్మర తనిఖీలు చేపట్టడం జరుగుతోందని ఇసికి సిఎస్ జవహర్ రెడ్డి వివరించారు.

ఈ వీడియో సమావేశంలో డిజిపి కె.రాజేంద్రనాథ్ రెడ్డి,సిఇఓ ముఖేశ్ కుమార్ మీనా, స్పెషల్ సిఎస్ రజత్ భార్గవ,హెూంశాఖ ముఖ్య కార్యదర్శి హరీశ్ కుమార్ గుప్త,జిఎస్టీ చీఫ్ కమీషనర్ గిరిజా శంకర్,ఎస్ఇబి డైరెక్టర్ రవి ప్రకాష్,ఆర్పి మీనా తదితర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నక్కపల్లి లో హాకీ టోర్నమెంట్

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లిమండలం ఈ గ్రామం లో 3..4..5 తేదీలలో ఉదయం 9గంటలకు రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్ నక్కపల్లి హైస్కూల్, నూతన హాకీ మైదానం లో జరుగుతయని కావున పెద్దలు అందరు విచ్చేసి ఈ క్రీడా పోటీలులో క్రీడాకారులను ఉత్తెజపరచ్చుటకు పాల్గొని ఉమ్మడి 13 జిల్లాల బాలురు మరియు బాలికలకు ఆశీస్సులు అందజేయగలరని క్లబ్ తరుపున మీ అందరిని కోరుకుంటున్నాము అని నక్కపల్లి హాకీ క్లబ్ కార్యదర్శి కొల్నాటి తాతాజీ తెలియజేసారు.






లోక కళ్యాణం కోసం
సామూహిక
శ్రీ లలితా పరమేశ్వరి
సహస్ర నామ పారాయణ
నవంబర్ 5 ఆదివారం
సాయంత్రం 05.30 గంటలకు
శ్రీ అన్నమయ్య విగ్రహం వద్ద
కురుసురా సబ్ మెరైన్ దగ్గర
R K Beach, విశాఖపట్నం
------------------
విశాఖ ఆరువేల నియోగి
బ్రాహ్మణ సంక్షేమ సంఘం
ఆధ్వర్యంలో

# భూసేకరణ కేసులో యూపీ గవర్నర్‌కు సమన్లు జారీ చేసిన ఎస్‌డీఎం సస్పెన్షన్



బుడాన్: భూసేకరణకు సంబంధించిన కేసులో ఉత్తరప్రదేశ్ గవర్నర్‌కు సమన్లు పంపిన సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ (జుడీషియల్), ఆయన సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసినట్లు అధికారులు గురువారం తెలిపారు.

తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు ఎస్‌డిఎం వినీత్ కుమార్‌ను బుధవారం సస్పెండ్ చేసినట్లు జిల్లా మేజిస్ట్రేట్ మనోజ్ కుమార్ తెలిపారు. ఎస్‌డిఎం యొక్క 'పేష్కార్' (అధికారికి ఫైళ్లను అందించే సిబ్బంది) కూడా సస్పెండ్ చేయబడింది.

గత నెలలో సమన్లు జారీ చేయబడ్డాయి, గవర్నర్ కార్యాలయం అటువంటి చర్యకు వ్యతిరేకంగా ఆమెకు రాజ్యాంగపరమైన మినహాయింపును ఉదహరించింది.

ఎస్‌డిఎం కోర్టులో లోడా బహేరి గ్రామానికి చెందిన చంద్రహాస్ అనే వ్యక్తి మరొక వ్యక్తిని మరియు గవర్నర్‌ను కక్షలు చేస్తూ దాఖలు చేసిన భూమికి సంబంధించిన పిటిషన్‌కు సంబంధించినది.

తన అత్త కటోరి దేవి ఆస్తిని బంధువు తన పేరున రిజిస్టర్ చేయించాడని, ఆ భూమిని విక్రయించి, రూ.12 లక్షల పరిహారం ఇచ్చి ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నదని చంద్రహాస్ ఆరోపించారు.

ఈ పిటిషన్‌ను విచారించిన ఎస్‌డిఎం (జ్యుడిషియల్) కుమార్, భూమిని కొనుగోలు చేసిన వ్యక్తి పేరుతో పాటు, యుపి రెవెన్యూ కోడ్ సెక్షన్ 144 కింద అక్టోబర్ 7న గవర్నర్ ఆనందీబెన్ పటేల్‌కు సమన్లు జారీ చేసి, ఆమె లేదా ఆమె ప్రతినిధిని హాజరు కావాలని కోరారు. అక్టోబర్ 18, అధికారి జోడించారు.

ఈ లేఖ అక్టోబరు 10న గవర్నర్ ఇంటికి చేరడంతో, గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి బద్రీనాథ్ సింగ్ DMకి లేఖ రాశారు మరియు గవర్నర్‌కు సమన్లు లేదా నోటీసు జారీ చేయడం ఆర్టికల్ 361 (ది) ఉల్లంఘన అని SDMకి తెలియజేయాలని కోరారు. రాజ్యాంగంలోని అధికారాలు మరియు విధులను అమలు చేయడానికి రాష్ట్రపతి లేదా గవర్నర్ ఏ న్యాయస్థానానికి జవాబుదారీ కాదు.

దీనిపై విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని డీఎంను ఆదేశించారు.

# అక్రమ అరెస్టులను ఖండించండి




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వైసిపి చేపట్టిన సామాజిక సాధికారత బస్సు యాత్ర వి.మాడుగుల వస్తున్న సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న ను, కరువు ప్రాంతాల పరిశీలకు వెళ్తున్న ఎపి రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయనబాబు, కె.కోటపాడు మండల సిపిఎం నాయకులు వై.దేముడలను అక్రమంగా అరెస్టు చేసి సబ్బవరం పోలీస్ స్టేషన్కు తరలించడాన్ని, కె.కోటపాడు సిపిఎం మండల కన్వీనర్ ఆర్.ముత్యాలనాయుడును గృహ నిర్బం దించడాన్ని సిపిఎం అకాపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది.

ఈ అక్రమ అరెస్టులకు, నిర్బంధానికి నిరసనగా అనకాపల్లి ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద నిర్వహించిన రాస్తారోకోను ఉద ్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో విలయతాండమాతున్న కరువు పట్ల, ప్రజా సమస్యలను పరిష్కరిం చాల్సిన రాష్ట్ర ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా సిపిఎం నాయకులను అరెస్టు చేయడం హేయమైన చర్య. రైతు సంఘం, సిపిఎం నాయకులను రోడ్డు మార్గంలో అడ్డగించి అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్కు తరలించడమంటే ప్రజాస్వామ్య హక్కులను ఖూనీచేయ డమే. సిఎం పర్యటన సందర్భంగా ముందుగా సిపిఎం నాయకులను పరి పాటిగా వుండేది. ఇప్పుడు మంత్రులు, ఎమ్మెల్యేలు చేసే బస్సు యాత్రల కారణంగా సిపిఎం నాయకులను అరెస్టు చేయడం అంటే ప్రజల పట్ల, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంత వైఫల్యం చెందిందో అర్ధమౌతుంది. పేరుకే సామాజిక సాధికార యాత్రలను చెప్పి ప్రజా సమ స్యలను, ముఖ్యంగా జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించడంలో జిల్లా ప్రజా ప్రతినిధులు పూర్తి విఫలం చెందారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అణిచివేత, నిర్బంధ చర్యలను మానుకొని ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కరిం చాలి. ప్రభుత్వం వెంటనే జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని, జిల్లాలో అపరిష్కృతంగా వన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్.శంకరరావు, వి.వి.శ్రీనివాసరావు, అల్లు రాజు, సిపిఎం నాయకులు బి. ఉమామహేశ్వరావు, ఇ.నరసింహమూర్తి, సిహెచ్.శివాజీ, ఎస్.నాగరమణ, ఎం.రమణ తదితరులు పాల్గొన్నారు.

# మాడుగులలో బస్సు యాత్రలో పాల్గొన్న వైసీపీ నేతలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలోని మాడుగుల లో వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్ర ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఉత్తరాంధ్రప్రాంతీయ సమన్వయకర్త వై వి సుబ్బారెడ్డి కి పుష్పగుచ్చం అందజేసి స్థానిక పార్టీ నాయకులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, బూడి ముత్యాల నాయుడు , ఎంపీ సత్య వతమ్మ, జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ , ప్రభుత్వ విప్ కర్ణం ధర్మశ్రీ, ఆడారి ఆనంద్ జిల్లా ఎమ్మెల్యేలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నేడు వైజాగ్‌లోని ఏడు కొండలపై జివిఎంసి విత్తనాలు వెదజల్లుతుంది



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ (జివిఎంసి) తూర్పు నావికాదళం మద్దతుతో రెండవ దశ సీడ్ బాలింగ్‌ను ప్రారంభిస్తుందని, నవంబర్ 3 న నగరంలో ఐఎన్ఎస్ డేగా హెలికాప్టర్ల ద్వారా విత్తనాలను ఎగురవేసి చెదరగొట్టనున్నట్లు కమిషనర్ సాయికాంత్ వర్మ తెలిపారు.

నగరంలోని ఎంపిక చేసిన ఏడు కొండలపై ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు శ్రీ వర్మ బుధవారం అధికారికంగా విడుదల చేశారు. కార్పొరేషన్‌లో ఇప్పటికే అక్టోబర్ 2న 1.50 లక్షల సీడ్ బాల్స్ వేయగా, రెండో దశలో మిగిలిన 50 వేల సీడ్ బాల్స్‌ను సీడింగ్ చేశారు. పావురాల కొండ, కాపులుప్పాడ కొండ, సింహాచలం కొండ, పొర్లుపాలెం కొండ, వెదుర్ల నరవకొండ, యారాడ కొండలను గుర్తించినట్లు తెలిపారు.

# 12వ వార్డులో ఓటర్ వెరిఫికేషన్ మరియు బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకి గారంటీ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 12 వ వార్డులో విశాఖ తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాలమేరకు వార్డు ఇంచార్జి ఒమ్మి అప్పలరాజు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకి గారంటీ మరియు బూత్ నెంబర్లు 33,56 లలో ఓటర్ వెరిఫికేషన్ డోర్ టు డోర్ వెళ్లి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడి సత్యం, పార్లమెంట్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి పోల రావు, పార్లమెంట్ కమిటీ సెక్రటరీ ఏడు వాక సన్యాసిరావు,33 బూత్ బిఎల్ఎ సూరాల బ్రహ్మం, 56 బూత్ బిఎల్ఎ కాయిత గోవింద, నాయకులు దువ్వి తాతారావు, గొలుసు రమణ, డబ్బీరు నాగరాజు, నమ్మి గణేష్, పనీంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.


















VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, ,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676